News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :30 | ఖమ్మం | శనివారం,మార్చి 16, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

## కవితను ఎలా అరెస్ట్ చేస్తారు? కోర్టులో మీరే ఇబ్బందులు ఎదుర్కొంటారు

ఈడీ అధికారి భానుప్రియ మీనాతో కేటీఆర్ వాగ్వాదం



- అరెస్ట్ చేయమని సుప్రీంకోర్టుకు చెప్పిన తర్వాత ఎలా అరెస్ట్ చేస్తారు? అని నిలదీత
- సుప్రీంకోర్టులో చెప్పిన మాటలను ఈడీ అధికారులు తప్పుతున్నారని ఆగ్రహం
- కావాలని అరెస్ట్ చేసేందుకు శుక్రవారం వచ్చారన్న కేటీఆర్

వివరాలు 2లో..



## ఎమ్మెల్సీ కవిత
# అరెస్ట్



కవితను విమానాశ్రయానికి తరలించిన ఈడీ..
నేడు ఢిల్లీలో ఈడీ కోర్టులో ప్రవేశపెట్టే అవకాశం

- సాయంత్రం 5.20 గంటల సమయంలో కవితను అరెస్ట్ చేసినట్టు ఈడీ ప్రకటన
- మనీ లాండరింగ్ యాక్ట్ కింద అరెస్ట్ చేసినట్టు వెల్లడి
- రాత్రి 8.45 గంటలకు హైదరాబాద్ నుంచి ఢిల్లీ ఫ్లైట్
- ఐదు గంటలుగా కవిత ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు
- ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో కవితను అదుపులోకి తీసుకున్న ఈడీ
- బీఆర్ఎస్ శ్రేణుల నిరసనలతో కవిత నివాసం వద్ద ఉద్రిక్తత
- ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో భాగంగా కవిత నివాసంలో సోదాలు
- ఢిల్లీ నుంచి వచ్చిన 10 మంది ఈడీ అధికారులు
- కవిత, ఆమె సహచరుల ఫోన్లను తీసేసుకున్న అధికారులు

వివరాలు 2లో..

## 4% రిజర్వేషన్లను తొలగించడం.. మోదీ, షా వల్ల కాదు



- అర్హులైన ముస్లింల ఇంటి వద్దకే రుణాలు, పథకాలు
- ఎక్కడ అవకాశం ఉన్నా వారి వాటా వారికి ఇస్తాం
- ప్రభుత్వ ఇఫ్తార్ విందులో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- తెల్లవారుజాము దాకా హెూటల్స్, దుకాణాలకు అనుమతి

సీకే న్యూస్ హైదరాబాద్ :"రాష్ట్రంలో ముస్లింలకు ఇస్తున్న 4 శాతం రిజర్వేషన్లను తొలగిస్తామని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంటున్నారు. దీనిపై అయనకు స్పష్టంగా చెప్పదలచుకున్నా.. తెలంగాణ కాంగ్రెస్ అడ్డా. ఇక్కడ రిజర్వేషన్లను తొలగించడం అమిత్ షాతోనే కాదు.. ప్రధాని మోదీ వల్ల కూడా కాదు" అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఎల్బీ స్టేడియంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఆయన పాల్గొని మాట్లాడారు. ముస్లిం రిజర్వేషన్లను గతంలో కాంగ్రెస్

వివరాలు 2లో..

## హైదరాబాద్ లో మోదీ రోడ్ షో



- మల్కాజ్ గిరి నియోజకవర్గంలో మోదీ రోడ్ షో
- మీర్జాలగూడ నుంచి మల్కాజ్ గిరి వరకు రోడ్ షో
- రోడ్ షోలో పాల్గొన్న కిషన్ రెడ్డి, ఈటల రాజేందర్

వివరాలు 2లో..

## ఇదిగో... అంతా పథకం ప్రకారమే కవితను అరెస్ట్ చేశారు!

సీకే న్యూస్ హైదరాబాద్ :తమ పార్టీ ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు పథకం ప్రకారం అరెస్ట్ చేశారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఢిల్లీ మద్యం కేసులో ఈడీ అధికారులు కవితను అరెస్ట్ చేసి ఢిల్లీకి తరలించారు. ఈ అరెస్ట్‌పై హరీశ్ రావు

వివరాలు 2లో..



## నేడే ఎన్నికల భేరి

నేటి నుంచి అమల్లోకి రానున్న ఎన్నికల కోడ్




- లోక్ సభతో పాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు
- నేడు మధ్యాహ్నం షెడ్యూల్ విడుదల చేయనున్న కేంద్ర ఎన్నికల సంఘం
- జూన్ 16తో ముగుస్తున్న ప్రస్తుత లోక్ సభ పదవీకాలం

సీకే న్యూస్ హైదరాబాద్ : లోక్ సభ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల శాసనసభల ఎన్నికలకు రేపే నగారా మోగనుంది. నేడు మధ్యాహ్నం 3 గంటలకు ఎన్నికల షెడ్యూల్ ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించనుంది. ఈ మేరకు ఈసీ ఆరోజు అధికారికంగా ప్రకటించింది. నాలుగు రాష్ట్రాల శాసన సభ ఎన్నికలు కూడా ఇదే సమయంలో జరుగుతాయని తెలిపింది. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా, సిక్కిం రాష్ట్రాల శాసన సభలకు ఎన్నికలు జరగనున్నాయి. లోక్ సభ పదవీకాలం జూన్ 16తో ముగుస్తోంది. ఈలోగానే కొత్త ప్రభుత్వం ఏర్పడాల్సి ఉంటుంది. గత ఎన్నికల సమయంలో మార్చ్ 10న షెడ్యూల్ విడుదలయింది. ఏప్రిల్ 11 నుంచి ఏడు విడతల్లో పోలింగ్ జరిగింది. మే 23న ఓట్ల లెక్కింపు జరిగింది. మరోవైపు రేపు ఎన్నికల షెడ్యూల్ విడుదల కానున్న నేపథ్యంలో... నేటి నుంచి దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమల్లోకి రానుంది.

## బంధువులే హత్య చేశారు.. జగన్ అన్న ఇంతగా దిగజారుతాడని అనుకోలేదు

వివేకా స్మారక సభలో షర్మిల తీవ్ర వ్యాఖ్యలు

- వివేకా వర్ధంతి సందర్భంగా కడపలో సంస్మరణ సభ
- బాబాయ్ ను చంపిన వారికి ఇంత వరకు శిక్ష పడలేదని ఆవేదన
- తోబుట్టువుల కోసం జగన్ ఏం చేశారని ప్రశ్న



సీకే న్యూస్ హైదరాబాద్ :చిన్నాన్న వైఎస్ వివేకాను అత్యంత కిరాతకంగా హత్య చేసి ఐదేళ్లు గడుస్తోందని ఏపీసీసీ చీఫ్ షర్మిల అన్నారు. బాబాయ్ శరీరంపై ఎన్నో గొడ్డలి పోట్లు ఉన్నాయని, దారుణంగా హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. హత్య జరిగి ఐదేళ్లు పూర్తవుతున్నా ఇంత వరకు హంతకులకు శిక్ష పడలేదని అన్నారు. చిన్నాన్న మరణంతో చిన్నమ్మ, సునీత

వివరాలు 2లో..

## కవితపై కక్ష సాధింపు చర్యలకు దిగాల్సిన అవసరం మాకు లేదు

- ఎలాంటి నేరం చేయనప్పుడు కవితకు భయమెందుకు? అని కిషన్ రెడ్డి ప్రశ్న
- ఇన్నాళ్లు ఈడీ విచారణకు సహకరించకుండా కవిత తప్పించుకున్నారని ఆరోపణ
- విచారణ సంస్థలు తమ పని తాము చేసుకొని పోతాయన్న కిషన్ రెడ్డి



వివరాలు 2లో..

## జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన ముద్రగడ పద్మనాభం..

- కుమారుడితో కలిసి వైసీపీ కండువా కప్పుకున్న కాపు ఉద్యమ నేత
- మొన్ననే చేరాల్సి ఉండగా అనుకోని కారణాల వల్ల వాయిదా
- తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో జగన్ సమక్షంలో కండువా



వివరాలు 2లో..

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అరెస్ట్

బీఆర్ఎస్ పార్టీకి కోలుకోలేని భారీ షాక్ తగిలింది. ఆ పార్టీ ఎమ్మెల్సీ కవితను ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో అదుపులోకి తీసుకున్నారు. దాదాపు ఐదు గంటలుగా కవిత ఇంట్లో ఈడీ అధికారులు సోదాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. ఆమె సెల్ ఫోన్లను కూడా ఈడీ అధికారులు సీజ్ చేశారు. ఆ తర్వాత గత పదేళ్లలో ఆర్థిక లావాదేవీలపై ఆమెను ప్రశ్నించారు. కవిత లీగల్ టీమ్ ఆమె నివాసం వద్దకు వచ్చినప్పటికీ... వారిని ఈడీ అధికారులు అనుమతించలేదు. ఈ క్రమంలో కవితకు అరెస్ట్ వారెంట్ ఇచ్చిన ఈడీ అధికారులు... ఆమెను అదుపులోకి తీసుకున్నారు. మరోవైపు ఈ అంశంపై కాసేపట్లో ఈడీ నుంచి అధికారికంగా ప్రకటన వెలువడే అవకాశం ఉంది. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ శ్రేణులు బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేస్తున్నారు. ప్రస్తుత పరిణామాల నేపథ్యంలో కవిత నివాసం వద్ద తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఒకవేళ కవితను అరెస్ట్ చేసి ఇంటి నుంచి బయటకు తీసుకొస్తే... ఆమెను నేరుగా ఢిల్లీకి తరలించే అవకాశం ఉంది.

ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. బంజారాహిల్స్ లోని ఆమె నివాసంలో దాదాపు ఐదు గంటల సేపు సోదాలు జరిపి, విచారణ జరిపిన అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. సాయంత్రం 5.20 గంటల సమయంలో కవితను అరెస్ట్ చేసినట్టు ఈడీ అధికారికంగా ప్రకటించింది. కవిత నివాసం నుంచి నాలుగు వాహనాల్లో కవితను శంషాబాద్ ఎయిర్ పోర్టుకు తరలించారు. రాత్రి 8.45 గంటలకు శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఢిల్లీకి బయల్దేరుతారు. ఢిల్లీకి తరలించేందుకు సాయంత్రమే ఫ్లైట్ టికెట్లను బుక్ చేశారు. ఈ రాత్రికి కవిత ఈడీ అదుపులోనే ఉంటారు. మనీలాండరింగ్ యాక్ట్ కింద ఆమెను అరెస్ట్ చేసినట్టు ఈడీ అధికారులు తెలిపారు.

రేపు మధ్యాహ్నం ఆమెను ఈడీ కోర్టులో హాజరుపరిచే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. మరోవైపు తన నివాసం నుంచి బయటకు వచ్చిన కవిత అక్కడున్న బీఆర్ఎస్ శ్రేణులకు అభివాదం చేశారు. కవితను తరలిస్తున్న సమయంలో కవిత భర్త, పిల్లలతో పాటు కేటీఆర్, హరీశ్ రావు అక్కడే ఉన్నారు. ఈ సందర్భంగా అక్కడ తీవ్ర భావోద్వేగ పరిస్థితులు నెలకొన్నాయి. కవితను తరలించిన వాహనంలో ఒక మహిళా అధికారితో పాటు మరి కొందరు అధికారులు ఉన్నారు. భారీ భద్రత మధ్య కవితను ఎయిర్ పోర్టుకు తరలిస్తున్నారు.

# బంధువులే హత్య చేశారు.. జగన్ అన్న ఇంతగా దిగజారుతాడని అనుకోలేదు

- మొదటి పేజి తరువాయి

అందరి కంటే ఎక్కువ నష్టపోయారని చెప్పారు. వివేకానందరెడ్డి వర్ధంతి సందర్భంగా కడపలో స్మారక సభ జరుగుతోంది. ఈ సభకు ఏపీసీసీ చీఫ్ షర్మిల, వివేకా కూతురు సునీత, టీడీపీ నేత బీటెక్ రవి, బీజేపీ నేత ఆదినారాయణరెడ్డి, కాంగ్రెస్ నేత తులసిరెడ్డితో పాటు పలువురు నేతలు, ఆత్మీయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా షర్మిల భావోద్వేగంతో మాట్లాడారు. న్యాయం కోసం పోరాడుతున్న సునీతను టార్గెట్ చేసి ఎంతో వేధించారని షర్మిల మండిపడ్డారు. బాధితులకు భరోసా ఇవ్వాలన్న ఆలోచన లేకపోగా వారిపైనే ఆరోపణలు చేస్తారా? అని ప్రశ్నించారు. అన్నా అని పిలిపించుకున్న వారే హంతకులను రక్షిస్తున్నారని విమర్శించారు. బంధువులే హత్య చేశారని అన్ని సాక్ష్యాలు వేలెత్తి చూపుతున్నాయని తెలిపారు. హత్య చేసిన వారికి, చేయించిన వారికి ఇంత వరకు శిక్షపడలేదని చెప్పారు. హత్యకు గురైన చివరి క్షణం వరకు బాబాయ్ వైసీపీ కోసమే పని చేశారని అన్నారు. జగనన్న ఇంతగా దిగజారుతాడని అనుకోలేదని చెప్పారు. సాక్షిలో పైన వైఎస్ ఫొటో ఉంటుందని... కింద వైఎస్ తమ్ముడి వ్యక్తిత్వ హననం ఉంటుందని మండిపడ్డారు. అద్దం ముందు నిలబడి మీ మనస్సాక్షి ఏం చెపుతోందో వినాలని షర్మిల అన్నారు. తన తోబుట్టువుల కోసం వైఎస్ ఏం చేశాడో మీకు తెలియదా? అని ప్రశ్నించారు. వైఎస్ వారసుడిగా తోబుట్టువుల కోసం మీరు ఏం చేశారని జగన్ ను నిలదీశారు. ఐదేళ్లయినా చిన్నాన్న ఆత్మకు శాంతి కలగలేదని చెప్పారు. సునీత, తాను చిన్నప్పటి నుంచి కలిసి పెరిగామని, కలిసి చదువుకున్నామని షర్మిల తెలిపారు. న్యాయం కోసం పోరాడుతున్న సునీతకు తాను అండగా ఉంటానని చెప్పారు. రాజకీయాల కోసమో, అధికారం కోసమో తాను ఈ వ్యాఖ్యలు చేయడం లేదని... వివేకా హంతకులకు శిక్ష పడాలని అన్నారు.

# ఇదిగో... అంతా పథకం ప్రకారమే కవితను అరెస్ట్ చేశారు!

- మొదటి పేజి తరువాయి

మీడియాతో మాట్లాడుతూ... అక్రమ అరెస్టును రాజకీయంగా, న్యాయపరంగా ఎదుర్కొంటామని చెప్పారు. న్యాయవ్యవస్థపై తమకు నమ్మకం ఉందన్నారు. అక్రమ అరెస్టుపై సుప్రీంకోర్టులోపిటిషన్ వేసి చట్టపరంగా పోరాడుతామని తెలిపారు. బీజేపీ తమపై రాజకీయ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. కవిత అరెస్టును నిరసిస్తూ రేపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన చేపడతామన్నారు. ఏడాదిన్నర క్రితం విట్‌నెస్ కింద నోటీసులు ఇచ్చామని చెప్పిన ఈడీ... ఈరోజు వచ్చి అక్యూస్డ్ కింద అరెస్ట్ చేస్తున్నామని చెప్పడం దారుణమన్నారు. బీజేపీ, కాంగ్రెస్ కలిసి తమ పార్టీపై కుట్రలు పన్నుతున్నాయన్నారు. కవిత అరెస్ట్ ద్వారా తమ పార్టీ ప్రతిష్టను, కేసీఆర్ ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. తమది ఉద్యమాల పార్టీ అని... ఇవి తమకు కొత్త కాదన్నారు. ఇలాంటి కుట్రలు, అణచివేతలను, అక్రమ కేసులు ఎదుర్కోవడం ఉద్యమం నుంచి తెలిసిందే అన్నారు. ఈ కుట్రలను దాటుకొనే తెలంగాణను సాధించామన్నారు.

**పథకం ప్రకారమే చేశారు...**

కవిత అరెస్టుపై అంతా ముందే ప్లాన్ చేసుకొని వచ్చారని హరీశ్ మండిపడ్డారు. అంతా పథకం ప్రకారమే జరిగిందని ఆరోపించారు. ఈడీ అధికారులు ముందుగానే ఫ్లైట్ టిక్కెట్ బుక్ చేసుకున్నారని తెలిపారు. రేపు ఈసీ నోటిఫికేషన్ వస్తుందనగా ఈ రోజు అరెస్ట్ చేశారని విమర్శించారు. ఈ నెల 19న సుప్రీం కోర్టు తీర్పు రావడానికి మూడునాలుగు రోజుల ముందు అరెస్ట్ ఏమిటి? అని ప్రశ్నించారు. కావాలనే శుక్రవారం వచ్చారని... అదీ మధ్యాహ్నం వచ్చారని తెలిపారు. తద్వారా కోర్టుకు వెళ్లకుండా పథకం వేశారని ఆరోపించారు. కోర్టు సమయం అయిపోయాక సాయంత్రం ఐదున్నరకు అరెస్ట్ చేస్తున్నట్లు చెప్పారని మండిపడ్డారు. ఓ మహిళను ఇలా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. కవిత అరెస్టును న్యాయపరంగా ఎదుర్కొంటామన్నారు. సుప్రీంకోర్టులో అక్రమ అరెస్టుపై పిటిషన్ వేస్తామని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో తమను దెబ్బతీసేందుకే ఇలా చేశారని ప్రజలకు తెలుసునన్నారు. బీజేపీ కుట్రలను ప్రజాక్షేత్రంలో ఎదుర్కొంటామన్నారు. కవితను అక్రమంగా అరెస్ట్ చేశారని... దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు.

## ఓటర్లు అవగాహన కార్యక్రమం




మండల కేంద్రంలో దేశ పౌరుడిగా మరియు పౌరురాలిగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని గెలిపించడం మన అందరి బాధ్యతగా నా ఒక్క ఓటుతో ఏమవుతుందిలే అని నిర్లక్ష్యం వద్దు ఓటు వేసే మీ బాధ్యతను నెరవేర్చండి డబ్బు ఇతర పలోభావాలకు లొంగకుండా స్వేచ్ఛగా ఓటు వేయండి ఓటు హక్కును వినియోగిద్దాం ప్రజాస్వామ్యాన్ని గెలిపిద్దాం. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే లలిత మరియు డివి కృష్ణారావు పంచాయతీ కార్యదర్శులు వెలుగు ఏపీఎం నారాయణ మరియు ఓటర్లు పాల్గొనడం జరిగింది.

## కవితపై కక్ష సాధింపు చర్యలకు దిగాల్సిన అవసరం మాకు లేదు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై కక్ష సాధింపు చర్యలకు దిగాల్సిన అవసరం తమకు లేదని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. 12 మంది ఈడీ అధికారులు ఈ రోజు కవిత నివాసానికి వెళ్లి నాలుగైదు గంటలు విచారించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఈ అంశంపై కిషన్ రెడ్డి స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఢిల్లీ మద్యం కేసులో ఎలాంటి నేరం చేయనప్పుడు కవితకు భయమెందుకు? అని ప్రశ్నించారు. ఈడీ విచారణకు కవిత పూర్తిగా సహకరించాలని సూచించారు. ఇన్నాళ్లూ ఈడీ విచారణకు సహకరించకుండా ఆమె తప్పించుకున్నారని ఆరోపించారు. ఆమె సహకరించనందునే ఈడీ నేరుగా ఆమె ఇంటికి వెళ్లిందన్నారు. ఈడీ స్వయంప్రతిపత్తి కలిగిన సంస్థ అని గుర్తు చేశారు. ఎవరి పైనా కక్ష సాధింపు చర్యలకు దిగాల్సిన అవసరం తమకు లేదన్నారు. విచారణ సంస్థలు తమ పని తాము చేసుకొని పోతాయన్నారు.

# 4% రిజర్వేషన్లను తొలగించడం.. మోదీ, షా వల్ల కాదు

- మొదటి పేజి తరువాయి

ప్రభుత్వమే కల్పించిందన్నారు. దీనిపై సుప్రీంకోర్టులో కేసులు వేయగా సీనియర్ న్యాయవాదులను నియమించిందని గుర్తుచేశారు. అంత కష్టపడి సాధించిన ఈ రిజర్వేషన్లను కాపాడే బాధ్యత కూడా కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. ముస్లింలకు ప్రాధాన్యం ఇస్తామని.. ఎక్కడ అవకాశం ఉన్నా వారి వాటా వారికి వస్తుందని చెప్పారు. వీసీల ఎంపికలోనూ పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. అర్హులైన ముస్లింల ఇంటి వద్దకే రుణాలు, పథకాలు, ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని సీఎం రేవంత్ ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ సీఎంగా ఉన్నప్పుడు ఆయనకు సెక్రటరీగా జన్నత్ హుసేన్ ఉండేవారని.. ఇప్పుడు తనకు షానవాజ్ ఖాసిం ఉన్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారుగా షబ్బీర్ అలీ, టీఎస్‌పీఎస్సీ సభ్యుడిగా ముస్లింను నియమించామని వివరించారు. దమైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ పదవిని భర్తీ చేశామన్నారు. కాగా, హైదరాబాద్ ఎంపీ, ఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి, మత సామరస్యం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. విద్వేషాలు వ్యాపింపజేసేవారిని, ఇళ్లను కూల్చేవారిని అడ్డుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సీఏఏపై కాంగ్రెస్ విధానం ఏమిటో సీఎం ప్రకటన చేస్తే బాగుంటుందని వ్యాఖ్యానించారు. సమావేశానికి ముందు ముస్లిం అనాథ చిన్నారులకు సీఎం రేవంత్ బహుమతులు అందించారు. ఇఫ్తార్ విందులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత తొలిసారి నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ముస్లింలు భారీగా హాజరయ్యారు. మహిళలూ పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎల్బీ స్టేడియం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి ముస్లిం టోపీ పెట్టుకున్న ఫొటోతో భారీ కటౌట్‌లు ఏర్పాటు చేశారు. కాగా, రంజాన్ మాసం సందర్భంగా తెల్లవారుజామున 4 గంటల వరకు హోటళ్లు, దుకాణాలు తెరిచి ఉంచేందుకు సీఎం రేవంత్‌రెడ్డి అనుమతి ఇచ్చినట్లు షబ్బీర్ అలీ తెలిపారు. దీనిపై ప్రభుత్వం ఉత్తర్వులు వెంటనే విడుదల చేయనున్నదని చెప్పారు.

## హైదరాబాద్ లో మోదీ రోడ్ షో

హైదరాబాద్ :ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ చేరుకున్నారు. నగరంలోని మల్కాజ్ గిరి నియోజకవర్గంలో ఆయన రోడ్ షో నిర్వహిస్తున్నారు. మీర్జాలగూడ నుంచి మల్కాజ్ గిరి వరకు రోడ్ షో కొనసాగనుంది. విజయ్ సంకల్ప్ పేరుతో ఈ రోడ్ షోను నిర్వహిస్తున్నా రు. ఈ రోడ్ షోలో బీజేపీ ఎంపీ అభ్యర్థి ఈటల రాజేందర్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఉన్నారు.

రోడ్ షో కు పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరయ్యారు. ఆ ప్రాంతమంతా భారత్ మాతాకీ జై నినాదాలతో మారుమోగుతోంది. ఔర్ ఏక్ బార్ మోదీ సర్కార్ అంటూ బీజేపీ శ్రేణులు నినదిస్తున్నారు. మోదీ రోడ్ షో సందర్భంగా కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. రోడ్ షో తర్వాత రాజ్ భవన్ కు చేరుకుంటారు. ఈ రాత్రికి ఆయన రాజ్ భవన్ లోనే బస చేస్తారు.

## జగన్ సమక్షంలో వైసీపీలో చేరిన ముద్రగడ పద్మనాభం..

కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనా భం సస్పెన్స్‌కు తెరదించారు. కొద్దిసేప టి క్రితం వైసీపీలో చేరారు. ఈ ఉద యం తాడేప ల్లి క్యాంపు కార్యాల యం లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మో హ న్‌రెడ్డి సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ముద్రగడతోపాటు ఆయన తనయుడు గిరి కూడా వైసీపీ కండువా కప్పుకున్నారు.

ముద్రగడ రాజకీయ పార్టీలో చేరబోతున్నట్టు ఇటీవల ప్రచారం జరగడంతో ఆయన ఏ పార్టీలోకి వెళ్తారన్న ఊహాగానాలు మొదలయ్యాయి. జనసేన నేతలు ఆయన ఇంటికి వెళ్లి చర్చలు కూడా జరపడంతో ఆ పార్టీలో చేరడం ఖాయమని అందరూ భావించారు. అయితే అనూహ్యంగా వైసీపీలో చేరబోతున్నట్టు ముద్రగడ ఇటీవల ప్రకటించారు. మొన్ననే ఆయన పార్టీలో చేరాల్సి ఉండగా అనుకోని కారణాల వల్ల వాయిదా పడింది. ఎట్టకేలకు నేడు వైసీపీ కండువా కప్పుకుని ఆ పార్టీ నేతగా మారారు.

ముద్రగడ 1978లో జనతా పార్టీలో చేరి రాజకీయాల్లో అడుగుపెట్టారు. ఆ తర్వాత ఎన్టీఆర్ టీడీపీ స్థాపించాక అందులో చేరారు. ఉమ్మడి ఏపీలో నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎంపీగా గెలుపొందారు. 1999 ఎన్నికల్లో కాకినాడ లోక్‌సభ స్థానం నుంచి ఎన్నికయ్యారు. కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాల్లో మంత్రిగానూ పనిచేశారు.

## రోజాకు టికెట్ ఇవ్వొద్దు

ఎన్నికలకు సమయం దగ్గర పడుతున్న తరుణంతో సొంత పార్టీ నుంచే మంత్రి రోజాకు వ్యతరేకత ఎదురవుతోంది. నగరి నియోజకవర్గంలోని ఐదు మండలాల నేతలు రోజాకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు చేపట్టారు. వచ్చే ఎన్నికల్లో రోజాకు టికెట్ ఇవ్వొద్దని సీఎం జగన్ ను వారు కోరారు. జగనన్న ముద్దు – రోజా వద్దు అని ప్లకార్డులు ప్రదర్శించారు. తాము సపోర్ట్ చేయడం వల్లే నగరి నుంచి రోజా రెండు సార్లు గెలిచారని ఆమె వ్యతిరేక వర్గీయులు అన్నారు. సొంత చరిష్మాతో రోజా గెలిచే పరిస్థితే లేదని చెప్పారు. నియోజకవర్గంలోని కార్యకర్తలంతా నిరుత్సాహంతో ఉన్నారని తెలిపారు. తామంతా సపోర్ట్ చేస్తేనే రోజా గెలిచారని చెప్పారు. ఒక వేళ రోజాకు టికెట్ ఇస్తే ఆమె కచ్చితంగా ఓడిపోతారని... తాము కూడా ఎట్టి పరిస్థితుల్లో మద్దతు ఇవ్వబోమని స్పష్టం చేశారు. కార్యకర్తలతో రోజా చాలా చులకనగా మాట్లాడతారని విమర్శించారు. నగరి నియోజవర్గాన్ని రోజా, ఆయన సోదరులు దోచేశారని ఆరోపించారు. తమ అనుచరులపై పోలీసులతో తప్పుడు కేసులు పెట్టించి, వారిని ఇబ్బందులకు గురి చేశారని మండిపడ్డారు. తమను జగన్ బుజ్జగించారనే వార్తల్లో ఎలాంటి నిజం లేదని చెప్పారు. రోజా వల్ల పార్టీకి ఎంతో నష్టం జరుగుతోందని అన్నారు. ఈ విషయాన్ని జగన్ గమనించాలని చెప్పారు.

## కవిత అరెస్ట్.. నేడు ఈడీ ముందుకు కేజ్రీవాల్

- మొదటి పేజి తరువాయి

అవెన్యూ కోర్టు తోసిపుచ్చింది. దీంతో కేజ్రీవాల్ రేపు ఈడీ విచారణకు తప్పక హాజరు కావాల్సి ఉంటుంది. ఒకవేళ ఈసారి ఉల్లంఘిస్తే కోర్టు ధిక్కరణ కింద ఆయన అరెస్ట్ అయ్యే అవకాశం ఉంది. కాగా ఇప్పటివరకు ఈడీ కేజ్రీవాల్‌కు ఎనిమిది సార్లు సమన్లు ఇచ్చింది. ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు అదుపులోకి తీసుకోవడంతో ఆమె ఇంటి వద్ద ఉద్రిక్తత నెలకొంది. భారీగా బీఆర్ఎస్ పార్టీ అభిమానులు, మహిళలు కవిత ఇంటి వద్దకు చేరుకున్నారు. కవిత అరెస్ట్‌కు వ్యతిరేకంగా వారు నినాదాలు చేస్తూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో అక్కడ భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కవిత ఇంటి దగ్గర కేంద్ర బలగాలు మోహరించాయి. ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేసిన ఈడీ.. ఆమెను ఢిల్లీకి తీసుకెళ్లేందుకు పూర్తి ఏర్పాట్లు చేసింది. ఇవాళ రాత్రికి కవితను ఫ్లైట్‌లో హస్తినకు తరలించనున్నట్లు తెలుస్తోంది. అనంతరం న్యాయవాదులతో కలిసి కేటీఆర్, హరీశ్ రావు కూడా ఢిల్లీ వెళ్తారని సమాచారం.

## ఉద్యోగ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి త్రికమిటి

- మొదటి పేజి తరువాయి

ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో ముఖ్యమంత్రి ఎంసీహెచ్ ఆర్డీలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఆ సందర్భంగా సంఘాల ప్రతినిధులు ఇచ్చిన విజ్ఞప్తులు వినతులన్నింటినీ పరిశీలించి, ఉద్యోగుల సమస్యల పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. వీటిని పరిశీలించి సాధ్యాసాధ్యాలు, పరిష్కార మార్గాలను సూచించే బాధ్యతను త్రిసభ్య కమిటీకి అప్పగించారు. ఉద్యోగ సంఘాలు ప్రస్తావించిన అంశాలన్నింటినీ పరిగణనలోకి తీసుకొని పరిష్కరించే దిశగా సలహాలు సూచనలతో నివేదికను అందజేయాలని కమిటీకి సూచించారు.

## కవితను ఎలా అరెస్ట్ చేస్తారు? కోర్టులో మీరే ఇబ్బందులు ఎదుర్కొంటారు

బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేయడంపై మాజీ మంత్రి, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈడీ అధికారులు భానుప్రియ, మీనాలతో వాగ్వాదానికి దిగారు. వారిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కవితను అరెస్ట్ చేశారనే విషయం తెలిసిన కేటీఆర్, హరీశ్ రావు ఆమె నివాసానికి చేరుకున్నారు. విచారణ ముగిసిన అనంతరం కవిత ఇంట్లోకి వెళ్లిన కేటీఆర్... ఈడీ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందుకు సంబంధించి వీడియో వెలుగు చూసింది. సోదాలు పూర్తయ్యాయని, అరెస్ట్ వారెంట్ ఇచ్చామని ఈడీ అధికారులు భానుప్రియ, మీనాలు చెబుతున్నారని, అలాగే అరెస్ట్ వారెంట్ ఇచ్చామని చెబుతున్నారని పేర్కొన్నారు. సోదాలు ముగిశాక కూడా ఇంట్లోకి రావొద్దని అధికారులు హుకూం జారీ చేశాని ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్ట్ చేయమని సుప్రీంకోర్టుకు చెప్పిన తర్వాత ఇప్పుడు ఎలా అరెస్ట్ చేస్తారు? అని వారిని ప్రశ్నించారు. సుప్రీంకోర్టులో చెప్పిన మాటను ఈడీ అధికారులు తప్పుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోర్టు ద్వారా ఈడీ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కావాలని శుక్రవారం వచ్చారని మండిపడ్డారు. ట్రాన్సిట్ వారెంట్ లేకుండా కవితను ఎలా తీసుకు వెళతారు? అని ప్రశ్నించారు.

# మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినం వర్ధిల్లాలి.

- రాజ్యాంగ హక్కుల్ని మహిళ హక్కుల్ని కాలరాస్తున్న బిజెపి,
- దాని మిత్రపక్షాలకు వ్యతిరేకంగా పోరాడుదాం. పి ఓ డబ్ల్యు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 15,**ప్రగతిశీల మహిళా సంఘం జాతీయ కమిటీ పిలుపులో భాగంగా మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినం సందర్భంగా ఈరోజు భద్రాచలం పట్టణ కేంద్రంలో ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్ నుంచి ఆర్డిఓ ఆఫీస్ వరకు భారీ ప్రదర్శన నిర్వహించి భద్రాచలం ఆర్డీవో గారికి వినతి పత్రం అందజేశారు.

తదనంతరం ఏర్పాటు చేసిన సదస్సుకు పిఓడబ్ల్యు భద్రాచలం డివిజన్ ఉపాధ్యక్షురాలు రాపర్తి లక్ష్మి అధ్యక్షత వహించారు. ఈ సదస్సులో పిఓడబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ.నిర్మల పాల్గొని మాట్లాడారు. దేశంలో ఫాసిస్ట్ పాలన సాగుతుందని 2024 ఎన్నికల్లో బిజెపి గెలవాలని పావులు కదుపుతుందని,మహిళా రిజర్వేషన్ పేరుతో మహిళల ఓట్లను తన్నుకు పోవడానికి బిజెపి యోచిస్తుందని వారు ఆరోపించారు.

దేశంలో మహిళల భద్రతను మహిళా రక్షణ చట్టాలను గాలికి వదిలేసి మహిళలను వంటింటి కుందేలుగా మార్చే చెదలు పట్టిన కాలం,చెల్లిన మనుధర్మ శాస్త్రాన్ని భారత రాజ్యాంగంగా మార్చేందుకు బిజెపి దాని అనుబంధ సంస్థ అయినా ఆర్ఎస్ఎస్ తీవ్ర ప్రయత్నాలు చేస్తుందని వారన్నారు.

ఇందులో భాగంగానే రామాలయం నిర్మించి యావత్ దేశాన్ని హిందుత్వ బ్రాహ్మణీయ మత్తులో ముంచి కేంద్ర ప్రభుత్వం ఓట్ల రాజకీయం చేస్తోందని వారు మండిపడ్డారు. తదనంతరం పిఓడబ్ల్యు భద్రాచలం డివిజన్ గౌరవ అధ్యక్షురాలు పెద్దగోని ఆదిలక్ష్మి, కార్యదర్శి సున్నం భూలక్ష్మి ఈ సదస్సులో పాల్గొని మాట్లాడారు. భద్రాచలం, పినపాక నియోజకవర్గాలలో ఇల్లు లేని మహిళలు ఎందరో ఉన్నారని, వారిలో కొందరు పిఓడబ్ల్యు ఆధ్వర్యంలో కృష్ణ సాగర్ పంచాయతీ పరిధిలో సీతారామ కాల్వ పక్కన తాత్కాలిక గడ్డి గుడిసెలు వేసుకొని గ్రామానికి చింత లక్ష్మీ నగర్ అని నామకరణ చేసుకొని సంవత్సర కాలంగా నివసిస్తున్నారని వీరంతా కూడా గోదావరి ముంపు బాధితులు, ఇండ్లు లేని నిరుపేద ఆదివాసి, దళిత ఇతర పేద మహిళలలు. వీరి సమస్యల కోసం అనేకసార్లు ప్రభుత్వ అధికారులను, రెండు నియోజకవర్గాల పరిధిలోని ఎమ్మెల్యేలను కలిసిన వీరి సమస్యలకు పరిష్కారం దొరకలేదని వారన్నారు.

ఇప్పటికైనా వారికి తక్షణమే మంచినీటి వసతి, విద్యుత్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వారు కోరారు. అంతేకాకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ది.11/032024 మణుగూరు సభలో హామీ ఇచ్చినా ప్రకారం గృహ లక్ష్మి పతకం కింద భద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలోని గోదావరి ముంపు బాధితులకు తక్షణమే పదివేల వరకు గృహాలను సురక్షిత ప్రాంతాలలో తక్షణం నిర్మించాలని. ఈ నిర్మాణాలకు గాను మనుగూరు, సారపాక అడ్డరోడ్డు దగ్గర రాంపురం ఎదురుగా కావలసినంత ప్రభుత్వ స్థలం ఉన్నదని. ప్రధాన రహదారి దగ్గర ఉండటం వలన పేదలు కూలీలు పనులు వెళ్ళుటకు సౌకర్యంగా కూడా ఉంటుందని. టౌన్షిప్ ద్వారా పదివేల కుటుంబాల కు సురక్షిత ప్రాంతాల్లో గృహవసతి కల్పించవచ్చని, స్థానిక వనరుల ద్వారా సృష్టించ బడుతున్న ఆదాయాలను సక్రమంగా రాబట్టుకొని సద్వినియోగం చేసుకుంటే టౌన్షిప్ కు సరిపడా నిధులు సమకూరుతాయని వారు అన్నరు.

ఈ డివిజన్ పరిధిలో ఇండ్లు లేని యువ నిరుపేద జంటలను గుర్తించి, వారికి స్థానికంగా ఇండ్లు ఇవ్వాలని వారు రాష్ట్ర ప్రభుత్వాన్నీ డిమాండ్ చేశారు. తదనంతరం సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బానోత్ ఊక్లా నాయక్ పాల్గొని మాట్లాడారు.

ఉద్యమ నాయకులపై పోలీసులు అన్యాయంగా మోపిన కేసులను ఎత్తివేయాలని, ది.17/02/2024 న ఇల్లందు మండలం పూసపల్లి కుట్ర కేసును ఉపసంహరించుకోవాలని ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడే నాయకులపై అన్యాయంగా,అక్రమంగా మోపిన కేసులన్నింటిని ఎత్తివేయాలని,

గత టిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పులను నూతనంగా రాష్ట్రంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం చేయకూడదని ప్రజాపాలన ముసుగులో ఉద్యమకారులపై పాశావిక నిర్బంధం సరైన పద్ధతి కాదని పద్ధతి మార్చుకోకపోతే గత ప్రభుత్వం కు ప్రజలు ఎలాంటి బుద్ధి చెప్పారు అదే తీరు కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తుందని వారి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమం లో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాచలం, మణుగూరు సబ్ డివిజన్ నాయకులు పున్నం చందు, పి ఓ డబ్ల్యు డివిజన్ ఉపాధ్యక్షురాలు కురసం సుజాత, బండ్ల కమల నాయకులు మర్ల కృపా రాణి, సోడి అచ్చమ్మ, గలిగి నర్సమ్మ, కణితి వెంకటమ్మ, తెల్ల సుశీల, ఇల్లందుల రాజేశ్వరి, మోతుకురు అంజలీ, బిళ్ల చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

# కరకట్ట పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా" తెల్లం వెంకట్రావు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 15,** భద్రాచలంలో కునవరం రోడ్ నందు జరుగుతున్నటు వంటి కరకట్ట పనులను పరిశీలించిన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు.

ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, ఎండి నవాబ్,నర్రా రాము, యూత్ అధ్యక్షులు గాడి విజయ్, కార్యదర్శి ఆకుల వెంకట్, ఉపాధ్యక్షులు పుల్లగిరి నాగేంద్ర, కావూరి గోపి తదితరులు పాల్గొన్నారు...

# ఎన్ సి సి తో భవిష్యత్ బంగారం





**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 15:**విద్యార్థులు క్రమశిక్షణతో పాటు దేశభక్తిని అలవరచుకుని దేశ అభివృద్ధిలో పాలు పంచుకోవాలని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్యామసుందరి, ఎన్ సి సి అధికారి దూడల వెంకటేష్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం స్థానిక జడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు 2024-25 సంవత్సరానికి గాను పదో ఎన్సీసీ వరంగల్ బెటాలియన్ ఆధ్వర్యంలో ఆర్మీ వింగ్ కి సంబంధించిన సెలెక్షన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...క్రమశిక్షణ, జాతీయ సమైక్యత, నాయకత్వ లక్షణాలు పెంపొందించి ఉత్తమ లక్షణాలు గలయువతను తయారు చేసేందుకు ఎన్ సి సి ల్ఉపయోగపడుతుందని అన్నారు.ఇటువంటి అవకాశాన్ని సద్వినియోగ పరచుకుంటే విద్యార్థుల భావి జీవితం బంగారు బాట

అవుతుందని అన్నారు.ఎన్ సి సి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం ఇంకా ఎన్నో విషయాలు అలవాడుతాయని అన్నారు. దీని ద్వారా భవిష్యత్తులో ఏదైనా సాధిస్తాననే నమ్మకం పెరుగుతుందని అన్నారు. దేశం కోసం పని చేయాలన్న ఆలోచన కలుగుతుందని అన్నారు.ఈ శిక్షణ రెండు సంవత్సరాలు విద్యార్థులకు సైనిక విభాగానికి సంబంధించి డ్రిల్, పరేడ్, వెపన్ ట్రైనింగ్, మ్యాప్ రీడింగ్, హెల్త్ అండ్ అవేర్నెస్, జాతీయ సమైక్యత, సామాజిక బాధ్యత, ఫీల్డ్ క్రాఫ్ట్ బాటిల్ క్రాఫ్ట్ మరియు శారీరక తదితర అంశాలలో ఉంటుందన్నారు.ఈ సందర్భంగా 75 మంది విద్యార్థులకు వారి వారి శారీరక సామర్థ్యాన్ని పరీక్షించి,50 మందిని ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో పదవ తెలంగాణ ఎన్ సి సి బెటాలియన్ వరంగల్ అధికారులు హవల్దార్ దినేష్ వద్దర్, హవల్దార్ నిఖేశ్ కోట్లే, ఉపాధ్యాయులు కోటగిరి శేఖర్, మంద సోమరాజు,యోగేశ్వర్ రావు,హరనాథ్ రెడ్డి, ఖాజా అలీ,నవీన్, మురళి, రవి, వేణు,విజయలక్ష్మి, లక్ష్మమ్మ, స్వర్ణలత,మీరా,దుర్గమ్మ,కాడెట్లు వినిల్,అఖిల,శ్రుతి తదితరులు పాల్గొన్నారు.

# కొల్లాపూర్ పీజీ సెంటర్ లో ప్రశాంతంగా సెమిస్టర్ ఎగ్జామ్స్

- కొల్లాపూర్ పియూపిజి సెంటర్ ప్రిన్సిపల్ మార్క్ పాలోనియస్



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని పాలమూరు యూనివర్సిటీ పిజి సెంటర్ లో, బిపిఎడ్ మరియు పిజి సెమిస్టర్ ఎగ్జామ్స్ ప్రశాంతంగా జరుగుతున్నాయనీ ప్రిన్సిపాల్, చీఫ్ సూపరిడెంట్ డా. మార్క్ పోలోనియస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులకు పరీక్ష కేంద్రంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించి నట్లు ఆయన తెలిపారు ఇట్టి విషయాన్ని విద్యార్థిని విద్యార్థులు గమనించి సహకరించగలరనీ ఈ సందర్భంగా ఆయన తెలిపారు

# యాదగిరిగుట్ట పై గత సంప్రదాయాలను అమలు చేసిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య





**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 15:**యాదగిరిగుట్టపై శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని భక్తులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి.ఒక రాత్రి కొండపైన నిద్ర చేసి మొక్కును చెల్లించుకొనే వారు.గత ప్రభుత్వంలో ఆలయ అభివృద్ధి పేరు మీద పాత ఆచారాలను పాటించకుండా,వాటికి స్థలాలు లేకుండాచేశారు.దీంతో ఆలేరు నియోజకవర్గంలో ప్రజల ఆశీర్వాదం తో గెలిచిన ప్రభుత్వం విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య గత సంప్రదాయలను,ఆచారాలను, ఒక్కొక్కటిగా అమలులోకి తీసుకొని వస్తున్నారు.తాజాగా మొక్కులు చెల్లించుకొనేందుకు కొబ్బరికాయలు కొట్టే స్టలన్ని ప్రారంభించారు.దీంతో పాటు అంతకముందు ఆటో కార్మికులను కొండపైకి అనుమతించారు.శుక్రవారం ఉదయం యాదగిరిగుట్ట పైన భక్తులు నిద్ర చేయడం కోసం డార్మెంటరి హాల్ ని ప్రభుత్వ.విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య ఆలయ అధికారులతో కలిసి ప్రారంభించారు.అదేవిధంగా బ్రహ్మోత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన ధార్మిక సాహిత్య మహాసభలను ప్రారంభించారు.అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎండ కాలం భక్తుల సౌకర్యార్థం కోసం షెడ్ నిర్మాణం కు శంకుస్థాపన చేశారు.ఆ తర్వాత బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కృష్ణావతార సేవలో పాల్గొని సాష్టాంగ నమస్కారం చేశారు.

# ఘనంగా ఎంపీ నామ జన్మదిన వేడుకలు.



**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**స్థానిక మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.

బీఆర్ఎస్ నాయకులు సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమమహేశ్వరరావు, దొడ్డా శంకర్ రావు,రఫీ కేక్ కట్ చేసి ఎంపీ నామా కి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మట్టా ప్రసాద్, అద్దంకి అనిల్, చాంద్ పాషా, మారుతి సూరిబాబు, రఘు, నాయకులు అమరవరాపు కృష్ణరావు, మాధురి మధు, నరుకుల శ్రీను, వల్లభనేని పవన్, పర్వతనేని వేణు, గాదె సురేష్, కొంగర రమేష్, అబ్దుల్లా, బెల్లంకొండ రాము, మేకల నరసింహారావు, మిద్దె శ్రీను, మరికంటి శ్రీను, చింతల సత్యనారాయణ, మదీనా పాషా, వలి, దాడి రఘు, వెంకటేశ్వరరావు, క్లబ్ వెంకటేశ్వరరావు, జగన్ మోహన్ రావు, అర్జున రావు, వేదుళ్ళ నాగు, పుచ్చా వెంకటేశ్వరరావు, వినుకొండ వెంకటేశ్వరరావు, రామిశెట్టి కృష్ణ, చంటి, బాబు తదితులున్నారు.

# యువత వంద శాతం ఓటు నమోదు చేసేలా స్వీప్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలి...

జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి ఎం.ఎ.కృష్ణన్






**సి కే న్యూస్ (సంపత్) మార్చ్ 15:**రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో యువత వంద శాతం ఓటు నమోదు చేసేలా స్వీప్ అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, ఎన్నికల స్వీప్ నోడల్ అధికారి ఎం.ఎ.కృష్ణన్ క్యాంపస్ అంబాసిడర్లకు సూచించారు.విద్యార్థినీ విద్యార్థులను ఎన్నికల ప్రక్రియలో భాగస్వామ్యం చేసేలా ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీలకు క్యాంపస్ అబాసిడర్స్ గా నియమితులైన ప్రిన్సిపల్స్, డిపిఎం, ఎపిఎం లకు శుక్రవారం నాడు కాన్ఫరెన్స్ హాలులో శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది.శిక్షణా కార్యక్రమంలో స్వీప్ నోడల్ అధికారి అయిన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మాట్లాడుతూ....ప్రజాస్వామ్యానికి మూలమైన ఎన్నికల ప్రక్రియలో ప్రజలు ముఖ్యంగా యువత భాగస్వామ్యం కావాలని, అందుకోసం కళాశాలల్లో విద్యార్థులకు ఓటు యొక్క విలువ తెలియచెప్పేలా అవగాహనా కార్యక్రమాలు నిర్వహించాలని, వచ్చే ఏప్రిల్ ఒకటవ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్క విద్యార్థిని ఓటరుగా నమోదు చేయాలని,అంతే కాకుండా ఎన్నికల రోజున వారంతా పోలింగ్ కేంద్రానికి వెళ్లి తప్పనిసరిగా ఓటు వేసేలా క్యాంపస్ అంబాసిడర్లు అవగాహన కల్పించాలని కోరారు.డబ్బు,మద్యం,బహుమతులు ఎన్నికల వేళ ప్రలోభ పెడుతుంటాయని,ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిష్పక్షపాతంగా అభ్యర్థులను ఎన్నుకున్నట్లయితే తిరిగి వారి నుండి మనం మంచిని ఆశించవచ్చుననే విషయాన్ని యువ ఓటర్లకు తెలియచెప్పడం మన కనీస విధి అన్నారు.ఎన్నికలలో జరిగే అక్రమాలపై "సి" విజిల్ యాప్ లో ఫిర్యాదులు చేయడం ద్వారా వంద నిమిషాలలో ఫిర్యాదులను పరిష్కరించడం జరుగుతుదని,ఎం.సి.సి. ఎన్నికల ప్రవర్తనా నియమావళి, నిబంధనలు పకడ్బందీగా అమలు అవుతాయని ప్రజలకు,యువతకు తెలియాల్సి వుందని అన్నారు.రేపటి తరానికి తగినట్లుగా భావితరాలను తయారు చేయాల్సిన బాధ్యత అందరిపైన వుందని అంటూ వంద శాతం ఓటు నమోదు, ఓటు వినియోగం జరిగేలా క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు.శిక్షణా కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రమణి, వివిధ కాలేజీల ప్రిన్సిపాల్స్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నాగేశ్వరాచారి, డిపిఎం, ఎపియంలు, అధికారులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలి...

మాల మహానాడు డిమాండ్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 15,**
స్థానిక ఏఎంసీ కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల బాబు అధ్యక్షతన నిర్వహించారు . ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజ్ పాల్గొని మాట్లాడుతూ..... ఏజెన్సీ లో ఉన్న అర్హులైన ఎస్సీ , బీసీ, మైనార్టీల పేద ప్రజలకు ప్రతి కుటుంబానికి డబల్ బెడ్ రూములు ఇల్లు ఇవ్వాలని, గత ప్రభుత్వం లో ప్రతి ఒక్క అధికారులకి వినతి పత్రాలు అందించి అలిసిపోయామని ఆవేదన వ్యక్తపరిచారు. పేదల సంక్షేమం కోసం ఏర్పాటైన ఈ ప్రభుత్వం లోనైనా అర్హులైన నిరుపేదలకి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని కోరారు. లేనీపక్షంలో మాల మానాడు ఆగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు నాయకులు రామకృష్ణ, రాంబాబు, దుర్గారావు, సాంబశివరావు, వెంకటేశ్వర్లు, సామెల్ ఇతరులు పాల్గొన్నారు.

## తుమ్మల నగర్ వాసులకు మంచినీళ్లు లేవు.

- ఫారెస్ట్ అధికారులు మోసం చేయడం వల్ల పట్టాలు రాలేదు పోడు భూములకు పట్టాలు ఇవ్వండి
- సిపిఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి వినతి పత్రం
- సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ .



**సి కె న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునీర్.**సత్తుపల్లి మండల పరిధిలో చెరుకుపల్లి పంచాయతీ తుమ్మల నగర గ్రామంలో మంచినీళ్లు రాక అనేక రోజులుగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులు దృష్టికి తీసుకు పోయిన ప్రయోజనం లేకుండా పోతుందని తమరు జోక్యం చేసుకొని తుమ్మల నగర్ వాసులకు మంచినీటి సౌకర్యం కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానందని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

అదేవిధంగా గిరిజన కోయలైన వారికి ఉంటానికి ఇల్లు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని ఇందిరమ్మ ఇంటి పథకంలో 36 మంది నివాసం ఉన్నారని వారందరికీ ఇల్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

అదేవిధంగా గత 30 సంవత్సరాలుగా పోడు కొట్టి సాగు చేసుకుంటున్న భూములను ఫారెస్ట్ అధికారులు మోసం చేసి 110 ఎకరాలకు పట్టా లేవకుండా అడ్డుకున్నారని దీనిపై తమ స్పందించి గిరిజనులకు పట్టాలి అని దండు ఆదినారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కి మొరపెట్టుకున్నారు .

దీనికి స్పందించిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ కాంగ్రెస్ ప్రభుత్వంలో పేదలకు అన్ని విధాలుగా సహాయం చేస్తామని తమ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల్ని పరిశీలించి తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు పొడుపు పట్టాల సమస్యను ముఖ్యమంత్రి తో మాట్లాడి పరిష్కరిస్తామని అదేవిధంగా మంచినీళ్ల సమస్య తక్షణమే అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తామని కాంగ్రెస్ కమ్యూనిస్టుల పొత్తుతో వచ్చిన ప్రభుత్వం అని ఎన్నికల్లో సిపిఐ పార్టీ తమకు సహకరించిందని కచ్చితంగా వారు సూచించే సమస్యలను దృష్టిలో పెట్టుకొని పుష్కారాన్ని కృషి చేస్తామని వచ్చే ఎన్నికల్లో కూడా మీరు మేము కలిసి పని చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కమిటీ సభ్యులు దాటి వీరభద్రం శాఖ కార్యదర్శి గడ్డం కృష్ణయ్య గడ్డం రాజులు దారం రాజు మడకం భద్రమ్మ గడ్డం తిరుపతమ్మ తాటి వెంకటేశ్వర్లు తాటి కుమారి తాటి చిన్న వీరభద్రం తాటి రమేష్ నాగలక్ష్మి రాధా తాటి రాజ్యమ్మ వెంకటమ్మ నాగలక్ష్మి సీతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మోటకొండూర్ మండలం ఘనంగా పీడిత వర్గాల రాజ్యాధికార స్వాప్నికుడు మాన్యవార్ కాన్షీరామ్ జయంతి వేడుకలు



**సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :**యం యస్ పీ,ఎమ్మార్పియస్, ఆధ్వర్యంలో పీడిత వర్గాల రాజ్యాధికార స్వాప్నికుడు త్యాగశీలి మాన్యవార్ కాన్షిరాం గారి 90 వ జయంతి పురస్కరించుకొని మోటాకొండూర్ మండల కేంద్రం లో ని మహనీయ డా,, బీ ఆర్ అంబేద్కర్ చౌరస్తా లో కాన్షిరాం గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మెమెంతో మాకంత అనే నినాదం తో పీడిత వర్గాల కు రాజ్యాధికారం రుచి చూపించిన ఆ మహనీయుడు చూపిన బాటలోనే ఎమ్మార్పియస్ వ్యవస్థాపక అధ్యక్షులు మాన్యశ్రీ మంద కృష్ణ మాదిగ గారు రిజర్వేషన్లలో వాటా కోసం మహాజనుల రాజ్యాధికారం వైపు అడుగులేస్తున్నారని మహాజనులం అందరం కలసి కాన్షీరం గారు కలలు కన్న రాజ్యాధికారం ఈ రాష్ట్రం లో, ఈ దేశం లో సాధించి అట్టడుగు వర్గాలకి న్యాయం జరిగేలా ముందుకు సాగాలని పిలుపు నివ్వడం జరిగింది.

ఈ కార్యక్రమం లో యం యస్ పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎమ్మార్పియస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, మోటాకొండూరు మండల ఎమ్మార్పియస్ కన్వీనర్ ఆడెపు శ్రీనివాస్ మాదిగ, జిల్లా ఉపాధ్యక్షులు కుశంగుల కుమార్ మాదిగ, సీనియర్ నాయకులు బొట్ల శ్రీనివాస్ మాదిగ, గంధమల్ల నానీ మాదిగ, వేముల యాదగిరి మాదిగ, వి ఎచ్ పి యస్ నాయకులు భువనగిరి నర్సింగ్ రావ్,ఆడెపు భిక్షపతి మాదిగ, చిట్టిగళ్ల ఉప్పలయ్య మాదిగ, కొంగరి భిక్షపతి మాదిగ, ఆడెపు నరేష్ మాదిగ, గంధమల్ల కిష్టయ్య మాదిగ, గంధమల్ల రాములు మాదిగ తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ కిట్లను అందజేసిన జమాల్ ఖాన్




**సీ కే న్యూస్ కూనవరం ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 15,**ఉపవాస దీక్షలు చేస్తున్న పేద మధ్యతరగతి ముస్లిం కుటుంబాలకు జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం కూనవరం మండలంలోని కూనవరం, భీమవరం, టేకుల బోరు గ్రామాలకు మరియు విఆర్ పురం మండలంలోని 10 కుటుంబాల కు ఒక్కో కుటుంబానికి 10 కేజీలు బియ్యం కేజీ కందిపప్పు కేజీ పంచదార ఉప్పు మంచి నూనె ప్యాకెట్ కారం నిత్యవసర వస్తువులను అందజేశారు. కూనవరం మండలంలో 60 కుటుంబాలకు ఇదే తరహాలో రంజాన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ మాట్లాడుతూ రంజాన్ ఉపవాస దీక్షలు ఎంతో ప్రాముఖ్యత కలిగి ఉంటాయని పేదవారి ఆకలి తప్పులను తెలుపుతూ ధనిక వర్గాల వారికి అవగాహన కలిగిస్తూ అల్లా సన్నిధికి తోడ్పడేలా ఉంటాయన్నారు. రోజూ వారి పనులు చేసుకొని కష్ట పడే శ్రామికులు ఉపవాస దీక్షలు చేయటం కొంత వరకు ఇబ్బందులు ఉంటాయని సమస్యను దృష్టిలో పెట్టుకొని తనవంతు ఈ చిరు సాయం అందిస్తున్నామని జమాల్ ఖాన్ తెలిపారు. తనకు కలిగిన దానిలో నుండి పొరుగు వారికి ఎంతో కొంత సాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో విఆర్ పురం గ్రామ పెద్దలు సర్పరాజ్, ముస్లిం కమిటీ సభ్యులు, మరియు కూనవరం మజిద్ కమిటీ సూఫీ, షరీఫ్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటడానికి వివిధ శాఖలకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలి...





జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్

**సి కే న్యూస్ (సంపత్) మార్చ్15:**వచ్చే మూడు సంవత్సరాలకు గాను హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటడానికి వివిధ శాఖలకు నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్ అధికారులకు సూచించారు.శుక్రవారం నాడు కలెక్టరేటు కాన్ఫరెన్సు హాలులో ఆయన సంబంధిత శాఖల అధికారులతో సమావేశమై వచ్చే 2024, 2025, 2026 మూడు సంవత్సరాలకు గాను హరితహారంలో మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్దేశించారు. రాబోయే జూన్, జూలై మాసాలలో వర్షాలకనుగుణంగా మొక్కలు నాటాలని, శాఖల వారి లక్ష్యాన్ని సాధించాలని సూచించారు.ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలు,ప్రభుత్వ ఖాళీ భూములు, చెరువు కట్టలు, రోడ్ల వెంట, తదితర ప్రాంతాలలో మొక్కలు నాటాలని, ప్రజల అవసరాలకు అనుగుణంగా నర్సరీలలో అవసరమైన మొక్కల పెంపకం చేపట్టాలని తెలిపారు.కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి పద్మజారాణి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ. కృష్ణన్, జిల్లా పరిషత్ సిఇఓ శోభారాణి, జిల్లా వ్యవసాయ అధికారి అనూరాధ, జిల్లా పంచాయితీ అధికారి సునంద, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టరు, మున్సిపల్ కమీషనర్లు, అధికారులు పాల్గొన్నారు.ఖ

# కోర్టు ఆదేశాలు బేఖాతరు




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మార్చ్ 15,**పసుపల అలియాస్ పసుపులేటి మోహన్ రావు, తన తండ్రి పసుపుపుల వెంకట నారాయణ అలియాస్ నారాయణ ద్వారా తనకు వారసత్వంగా సంక్రమించిన ఆస్తిలో సర్వే నంబర్ 161/5 లోని ఫ్లాట్ నంబర్ 2 విస్తీర్ణం 689 చదరపు గజాల కొందరు అక్రమంగా కబ్జా చేసీ అక్రమ నిర్మాణం చేస్తున్నారని గౌరవ హైకోర్టును ఆశ్రయించారు. 7 మార్చి 2024 నుండి కాగా కోర్టు 15 మార్చి 2024 వరకు స్టేటస్ కో ఆర్డర్ ను ఇచ్చారు. అయితే కోర్ట్ ఉత్తర్వులను దిక్కరించి నిర్మాణాన్ని కొనసాగిస్తూ ఎవరైనా తమకు అడ్డు చెపితే ఊరుకోమని ఆ నిర్మాణం చుట్టు సీసీ కెమెరాలు అమర్చి తనపై అట్రాసిటీ కేసు పెడతా అంటూ బెదిరిస్తున్న అక్రమణ దారుడి పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మోహనరావు కోరారు.

తమ భూమిపై కబ్జాసురుల కన్ను పడిందని దాన్ని కాపాడుకునేందుకు కోర్టుకు వెళ్లిన ఫలితం దక్కాలేదని కోర్టు స్టేటస్ కో ఉత్త్వర్వులను ధిక్కరించి, అధికారులను భయపెడతు నిర్మాణం చేస్తున్నారని మోహన్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చుంచుపల్లి మండలం, విద్యానగర్ పంచాయతీ పరిధిలో తన తండ్రి పసుపుల వెంకట నారాయణ అలియాస్ నారాయణ ద్వారా తనకు వారసత్వంగా సంక్రమించిన ఆస్తి సర్వే నంబర్ 161/5 లోని ఫ్లాట్ నంబర్ 2 విస్తీర్ణం 689 చదరపు గజాల కొందరు అక్రమంగా కబ్జా చేసీ అక్రమ నిర్మాణం చేస్తున్నారని పసుపల అలియాస్ పసుపులేటి మోహన్ రావు అన్నారు. తాను గౌరవ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించగా 7 మార్చి 2024 నుండి కాగా కోర్టు 15 మార్చి 2024 వరకు స్టేటస్ కో ఆర్డర్ ను ఇచ్చారని, అయితే కోర్ట్ ఉత్తర్వులను దిక్కరించి నిర్మాణాన్ని కొనసాగిస్తూ ఎవరైనా తమకు అడ్డు చెపితే ఊరుకోమని ఆ నిర్మాణం చుట్టు సీసీ కెమెరాలు అమర్చి తనపై అట్రాసిటీ కేసు పెడతా అంటూ బెదిరిస్తున్న అక్రమణ దారుడి పై సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని మోహనరావు కోరారు.

# ఎమెల్సీ కవిత అరెస్ట్.. మరి కాసేపట్లో ఢిల్లీకి తరలింపు..!

సెర్చ్ వారంట్ తో పాటు అరెస్ట్ నోటీస్ జారీ ..

**హైదరాబాద్ సీ కే న్యూస్ :**లిక్కర్ స్కామ్ కేసులో బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను అరెస్ట్ చేశారు..ముందుగా ఆమెను ఈడీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు.. నేటి ఉదయం ఈడీ అధికారుల బృందం ముందుగా ఆమెకు సెర్చ్ వారంట్ జారీ చేశారు.. ఆ తర్వాత ఆమె ఇంటిలో సోదాలు నిర్వహించారు.. ఆరు గంటల సోదాల అనంతరం ఆమెను అరెస్ట్ చేసేందుకు వీలుగా ఆమెకు నోటీస్ అందజేశారు.. అనంతరం ఆమెను అరెస్ట్ చేశారు.. ఈ కేసులో ఆమెను మరింత లోతుగా విచారించేందుకు ఢిల్లీకి తీసుకెళ్లనున్నారు.. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది..



# విద్యార్థులు కోరినట్టుగానే టెట్ నోటిఫికేషన్ విడుదల చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం....

- ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్....

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 15,**విద్యార్థి, నిరుద్యోగుల పట్ల అంకితభావంతో, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశ కల్పన ధ్యేయంగా పనిచేస్తున్నటువంటి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన.... ఎన్.ఎస్. యు. ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్....

డీఎస్సీ కంటే ముందుగానే టెట్ నిర్వహించేందుకు విద్యార్థుల అభ్యర్థనకు తగిన విధంగా జీవోను విడుదల చేసినటువంటి రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్కకి, వారి సహచర మంత్రివర్గానికి ఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్ రాష్ట్ర విద్యార్థుల తరపున కృతజ్ఞతలు తెలిపారు....

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....



రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంతో మూడు లక్షల మంది నిరుద్యోగులకు మేలు కలుగుతుందని, ప్రజా ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన ఉంటుంద నటానికి ఈ నిర్ణయం నిదర్శనమని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల ఆలోచనలు వింటుందని మరోసారి రుజువైందని ఆయన అన్నారు.

## కాంగ్రెస్ పథకాలే మహిళలకు శ్రీరామ రక్ష...

- ప్రభుత్వాన్ని విమర్శించడం అంటే మనల్ని మనం అవమానించు కోవడమే...
- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), మార్చి ,15,**ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలే రాష్ట్రంలోని మహిళలకు, పేద ప్రజలకు శ్రీరామ రక్ష అని పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ఆయన పినపాక మండలంలో పర్యటనలో భాగంగా ఈ బయ్యారం, మల్లారం గ్రామపంచాయతీ కార్యాలయాలను ప్రారంభించారు. అనంతరం గ్రామస్తుల నుండి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ప్రతి ఒక్కరినీ పలకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి సంక్షేమ పథకాన్ని మహిళలకు మేలు జరిగే విధంగా రూపకల్పన చేశారని తెలిపారు. మహిళలు బాగుంటేనే వారి ఇల్లు బాగుంటుందని, తద్వారా సమాజం, రాష్ట్రం బాగుంటుందని నమ్మి రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు చేస్తున్నారని తెలిపారు. మహిళా సాధికారత కోసం ఇంత చేస్తున్న ముఖ్యమంత్రి ని, ప్రభుత్వాన్ని అభినందించక పోయినా ఫర్వాలేదు గానీ, పనీపాట లేని పది మంది పోగై ప్రభుత్వాన్ని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. మహిళలకు అన్నివిధాలా అండగా ఉన్న ఈ ప్రభుత్వాన్ని విమర్శించడం అంటే మనల్ని మనం అవమానించు కోవడమే అన్నారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఇచ్చిన హామీలు నాలుగు అమలు చేశామన్నారు. మహిళ పేరుతోనే ఇళ్ళు రాబోతున్నాయని గత ప్రభుత్వంలో మాదిరిగా ఎవరికీ లంచాలు ఇవ్వాల్సిన పనిలేదని, ఎవరి సిఫార్సులు అవసరం లేదన్నారు. భారతదేశంలో మహిళలు ముఖ్యమంత్రులుగా పనిచేస్తున్న రాష్ట్రాల్లో కూడా మహిళలకు ఇన్ని సంక్షేమ పథకాలు అమలు కావడం లేదని, మహిళలంతా కాంగ్రెస్ ప్రభుత్వానికి జేజేలు పలుకుతున్నారన్నారు. జిల్లా మంత్రులు బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు సహకారంతో నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. సమస్యలు ఉంటే నేరుగా తనకు తెలుపవచ్చని, మణుగూరు ప్రజా భవన్ కార్యాలయంలో అందుబాటులో ఉంటామన్నారు. తనను కలవడానికి ఎటువంటి పైరవీలు అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, యువజన కాంగ్రెస్ నాయకులు కొరసా ఆనంద్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మీరెడ్డి, గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,అర్జున్, తాసిల్దార్ సూర్యనారాయణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, మాజీ సర్పంచులు, సెక్రటరీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎప్పటికీ పూర్తి అవునో ఈ చటాన్ పల్లి రైల్వే బ్రిడ్జి

- ఇంకా ఎన్ని రోజులు ప్రజలకు తప్పని ఈ కష్టాలు



శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ :మార్చ్ 15 ( సి కె న్యూస్ )షాద్ నగర్ చాటాన్ పల్లి రైల్వే స్టేషన్ గేట్ దగ్గర వచ్చి పోయే వాహనదారులు మరియు ప్రజలకు తప్పని ట్రాఫిక్ తిప్పలు....ఎండకాలంలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడం వల్ల తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.కనీసం ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ ను నియంత్రించలేని పరిస్థితుల్లో ఉండడం వలన వచ్చి పోయే వాహనదారులు మరియు ప్రజలు ట్రాఫిక్ ను నియంత్రించ లేకపోవడం వలన ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చూసి చూడనట్టుగా చోద్యం చూస్తూన్న ప్రజా ప్రతినిదులు. ప్రభుత్వ యంత్రాంగం....కనీసం 25 నిమిషాల పాటు ట్రాఫిక్ లోనే విద్యార్థులు.ప్రజలు ...మరియు అత్యవసర ప్రాణాపాయ పరిస్థితుల్లో ఆసుపత్రికి వెళ్లలేని పరిస్థితుల్లో ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉన్నందున తక్షణమే స్పందించి ప్రజలకు మరియు వాహనదారులకు ట్రాఫిక్ తిప్పలు తప్పే విధంగా చర్యలు తీసుకోవాలని షాద్ నగర్ పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## జన్మదినం సందర్భంగా ఎలికట్ట భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలుచేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దంపతులు




శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం :మార్చ్ 15(సి కే న్యూస్ ) షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ జన్మ దినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం ఎలికట్ట భవానీ మాత ఆలయంలో ఎమ్మెల్యే శంకర్ అనురాధ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు ఈ సంధర్భంగా ఆలయ పూజారి అమ్మవారి ఆశీస్సులను వారికీ అందజేశారు. అమ్మవారి దయతో సమాజం బాగుండాలని ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నారు వారి వెంబడి కుటుంబ సభ్యులు కూడా అమ్మవారి పూజకు హాజరయ్యారు..

## విద్యార్థులు తల్లిదండ్రుల ఆశలు నెరవేర్చాలి...

- ప్రధానాచార్యులు బండిరాజుల శంకర్





సి కే న్యూస్ (సంపత్) మార్చ్15:కన్న తల్లిదండ్రుల ఆశలు తీర్చడం విద్యార్థులు తమ కర్తవ్యంగా భావించాలని శ్రీ రామకృష్ణ విద్యాలయం ప్రధానాచార్యులు బండిరాజుల శంకర్ అన్నారు.శుక్రవారం రోజున పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల వీడుకోలు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..తమ కోరికలను చంపుకొని, తమ సుఖాన్ని పక్కన పెట్టి తమ బిడ్డల ఉజ్వల భవిష్యత్తు కోసం నిరంతరం శ్రమించే తల్లిదండ్రుల ఋణం తీర్చలేనిదని అన్నారు.సోమవారం నుండి జరుగబోయే పదవ తరగతి పరీక్షలు బాగా రాసి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.కార్యక్రమంలో విద్యార్థులు తమ అనుభవాలను నెమరు వేసుకొన్నారు. విద్యార్థులు తమకు బోధించిన ఆచార్యులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ,కడారి పరమేశ్వరి,కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి,పెండెం విజయ భవాని,అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, యానాల సరస్వతి, గుండు లలిత, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక రవాణా కి అడ్డుకట్ట వేస్తా అని చెప్పిన ముఖ్యమంత్రి హామీని నిలబెట్టుకోవాలి.

- ముఖ్యమంత్రి హామీకి తూట్లు బోడుస్తున్న స్థానిక అధికారులు.
- కాల పరిమితి అయిపోయిన తూరుబాక ఇసుక ర్యాంపులో లూటీ అవుతున్న ప్రజా సంపద...
- యదేచ్ఛగా సాగుతున్న జీరో బండ్ల దందా
- అనుమతులను మించి డంపు చేసిన ఇసుక.
- అనుమతి లేకుండా అదనపు డంపింగ్ పాయింట్లను ఏర్పాటు చేసిన వైనం.
- పట్టించుకోని మండల రెవిన్యూ అధికారులు
- చోద్యం చూస్తున్న టిఎస్ఎండిసి , మైనింగ్ అధికారులు.
- కలెక్టర్ స్పందించి లూటీ ప్రజా సంపదను కాపాడాలి.
- రెన్యువల్ లేకుండా నడుపుతున్న తూరుబాక ఇసుక ర్యాంపుని రద్దు చేయాలి.
- సిపిఐఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా పార్టీ డివిజన్ కార్యదర్శి కొండా చరణ్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),మార్చ్ 15, భద్రాచలం పట్టణ కేంద్రంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపందా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది ఈ సమావేశంలో పార్టీ భద్రాచలం డివిజన్ కార్యదర్శి కొండ చరణ్ మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాన్ని నిలిపివేస్తానని గౌరవ ముఖ్య మంత్రి వర్యులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని అన్నారు దుమ్ముగూడెం మండలంలో తూరుబాకలో ఉన్న ర్యాంపు లో ప్రజా సంపద అయిన ఇసుక లూటీకి గురవుతుందని ఆరోపించారు ఈ ర్యాంపు పరిమిషన్ అయిపోయి చాలా రోజులు అవుతున్నప్పటికీ ఇప్పుడు కూడా ఇసుక తోలకాలు జరుగుతున్నాయని అన్నారు కాల పరిమితి అయిపోయిన ర్యాంపు ఏ విధంగా కొనసాగుతుందని ప్రశ్నించారు అనుమతికి మించిన ఇసుకను డంపు చేశారని జీరో బండ్ల ద్వారా అక్రమంగా ఆ ఇసుకను తరలిస్తున్నారని అన్నారు డంపు పాయింటు అనుమతి ఒకచోట ఉంటే అదనంగా రెండు చోట్ల డంపింగ్ల పాయింట్లు చేస్తున్నారని అన్నారు ఇంత జరుగుతున్న మండల రెవెన్యూ అధికారులు టిఎస్ఎండిసి మైనింగ్ అధికారులు పట్టించుకోకపోవడం సూచనీయమని అన్నారు మండలంలో చిన్నచితిక ఒకటి రెండు ట్రక్కుల ఇసుక అక్రమంగా స్థలాకాలు జరిపితే స్పందిస్తున్నటువంటి మండల రెవెన్యూ అధికారి లారీలకు లారీల ఇసుక అక్రమంగా తరలి వెళ్తుంటే ఎందుకు పట్టించుకోవడంలేదని విమర్శించారు ఈ ర్యాంపుకు సంబంధించినటువంటి అన్ని అనుమతులు వాటికి సంబంధించినటువంటి వివరాలు బహిర్గత పరచాలని డిమాండ్ చేశారు ఇప్పటికైనా తక్షణం కలెక్టర్ స్పందించి జరుగుతున్న ఈ ప్రజా సంపదలు ఊటీని ఆపాలని కాల పరిమితి అయిపోయిన తూర్బాక ఇసుక ర్యాంపుని సీజ్ చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల కచ్చితంగా పోరాటాల నిర్వహిస్తామని హెచ్చరించారు పార్టీ నాయకులు దాసరి సాయన్న ,మునిగల శివ, బోడా.సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదవాలి

- పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడిని అధిగమించాలి
- జన చైతన్య ట్రస్ట్ సభ్యులు పినరాళ్ల వంశీ

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 15:హుజుర్ నగర్ లోని ఎన్.ఎస్.పి హైస్కూల్ లో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులు, పెన్సిల్స్ ఇతర వస్తువులను జన చైతన్య ట్రస్ట్ ఆధ్వర్యంలో అందించడం జరిగింది . ఈ సందర్భంగా జనచైతన్య ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఇష్టంతో కష్టపడి చదవాలన్నారు. విద్యార్థులు పరీక్షలు రాసే సమయంలో ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా ఆహ్లాదకరమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని, 10 సంవత్సరాలు ఎన్నో కష్టాలను భరించి మనలను చదివించిన మన తల్లిదండ్రులకు మనమిచ్చే గొప్ప కానుక మన విజయమేనని వారు అన్నారు. పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినప్పుడు ఆ తల్లిదండ్రుల ముఖంలో కనిపించే ఆనందానికి అవధులు ఉండవని, పాఠాలు బోధించిన టీచర్లకు, అష్ట కష్టాలు పడి చదివించిన తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకువచ్చేలా మీరందరు కృషి చేయాలనీ, అంతేకాకుండా ప్రతి ఒక్కరు ఉన్నత స్థానాలకు ఎదగడానికి, మంచి ఉద్యోగాలు చేయడానికి, ఏ రంగంలోనైనా రాణించడానికి చదివే ప్రాధాన్యమని, ప్రతి ఒక్క విద్యార్థి అది దృష్టిలో ఉంచుకొని బాగా చదువుకొని గొప్ప మార్కులు సాధించుకోవాలని విద్యార్థులకు భవిష్యత్ లో తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు.



పదవ తరగతి ఉత్తీర్ణతతోనే విద్యార్థినీ, విద్యార్థులకు మంచి భవిష్యత్తుని సూచిస్తుందని, విద్యార్థులకు ఈ ఎగ్జామ్స్ ఫలితాలే తొలిమెట్టని ప్రియదర్శిని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మట్టపల్లి రవీందర్ సార్ అన్నారు.
అదేవిదంగా మీ పదవతరగతి బ్యాచ్ లో 9.8 జి.పి.ఏ పాయింట్స్ సాధించిన ప్రతి విద్యార్థికి ప్రోత్సాహక బహుమతి 2వేల రూపాయలను అందిస్తానని తేలుకుంట్ల శ్రీనివాస్ వాసవి ట్రేడర్స్ అన్నారు.
ఈ కార్యక్రమంలో జనచైతన్య ట్రస్ట్ సభ్యులు పినపారాళ్ల వంశీ, పారా.సాయి, శివశంకర్, కాశీ విశ్వనాథ్, భవిత స్కూల్ ప్రిన్సిపాల్ చీకురి రాజేష్, గంజి శివ, రాంబాబు, దగ్గుపాటి రమేష్, ప్రధానోపాధ్యాయులు బీరెల్లి శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యాయులు రాధదుర్గ, వేముల శ్రీనివాస్, సైదులు(సి.ఆర్.పి), బేబీరాణి, అన్నపూర్ణ, వెంకటేశ్వరరావు, పతంజలి శాస్రి, సైదా, షమి, సరిత మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సింజెంట ప్రైవేట్ లిమిటెడ్ పారిశ్రామిక ఆడ మగ వరి సాగుతో అధిక లాభాలు



సి కె న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్ 15 చేగుంట మండల్ లోని వివిధ గ్రామాల్లో సింజెంట ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ద్వారా చుట్టుపక్కల గ్రామాల్లో ఆడ మగ వరి సాగు చేయడం జరుగుతుంది పొట్ట దశలో ఇలావరిలో ఏదైనా కల్తీ విత్తనం వస్తే కంపెనీ వాళ్ళు ఇలా లేబర్ ను పెట్టి తీసివేస్తారు సుమారుగా ఇలా కల్తికారాలను తీయడం 40 రోజులు దాకా దానిలో వేరొక కల్తీ వరిని గుర్తించి తీసివేస్తారు .సింజెంట ఆడ మగవారితో సుమారుగా ఒక ఎకరానికి లక్ష .20000 నుంచి 1,50,000 వరకు పండించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో సింజెంట కంపెనీ సూపర్వైజర్ బాబు కుమార్. మేల్ లేబర్ సిద్ధిరాములు ఫిమేల్ లేబర్ నవీన ఉదయ తదితరులు పాల్గొన్నారు

## రేగు మల్లేశం ధనలక్ష్మి నూతన గృహప్రవేశం ఆహ్వానం లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు మార్చి 15. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని నెమలి కాల్వ గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త రేగు మల్లేశం ధనలక్ష్మి నూతనంగా ఇల్లు నిర్మాణం చేసినారు. గృహప్రవేశానికి ఎమ్మెల్యేని ఆహ్వానించగా కుంభమనిల్ కుమార్ రెడ్డి హాజరై సత్యనారాయణ స్వామి తీర్థప్రసాదాలు స్వీకరించినారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు
వంగాళ వెంకన్న, వాసు గౌడ్ ,కొండ నరసింహ, విజయ్ ,సాయి ప్రకాష్ ప్రీతి ,ఇంద్రశేఖర్ రేగు నరసింహ రేగు బీరప్ప బంధుమిత్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# తిరుపతి జిల్లా గూడూరు మండలం నేలటూరు గ్రామంలో పేదల సొంతింటి కల



సీకే న్యూస్ గూడూరు ప్రతినిధి దానం నరసింగరావు:పేదల సొంతింటి కల నెరవేర్చున సీఎంకు అభినందనలు గూడూరు రూరల్,పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చిన ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి అభినందనలు తెలుపుకుంటున్నామని గూడూరు జడ్పిటిసి వూటుకూరు యామిని అన్నారు. గురువారం గూడూరు మండల పరిధిలోని నెల్లటూరు గ్రామంలో అర్హులైన లబ్ధదారులకు ఇంటి పట్టాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్పిటిసి యామిని చేతుల మీదుగా ఇంటి పట్టాలు అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్య,వైద్యం,సొంతిల్లు ముఖ్య ధ్యేయంగా జగన్మోహన్ రెడ్డి పేద ప్రజలకు అండగా నిలిచారన్నారు. ఇన్ని ఏళ్లలో ఏ ముఖ్యమంత్రి చేయనన్ని అభివృద్ధి,సంక్షేమ లు చేయడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తూ ముందుకు తీసుకువెళుతు జగన్మోహన్ రెడ్డి చరిత్ర గడించారన్నారు. రానున్న ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రానికి చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని ఆయనను గెలిపించుకోవడం ప్రతి ఒక్కరు బాధ్యతగా తీసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు,అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నారుగూడెం జడ్పీహెచ్ఎస్ లో పాఠశాల స్థాయి ఆర్ట్ ఎగ్జిబిషన్..



విజేతలకు బహుమతి ప్రధానం చేసిన ఎంఈఓ...

తల్లాడ మార్చి 15, సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ ....
తల్లాడ మండలం అన్నారగూడెం గ్రామంలో స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో,ఆపాఠశాల వార్షికోత్సవం సందర్భంగా ఆరవ తరగతి నుండి 10వ తరగతి వరకు విద్యనభ్యసించే విద్యార్థులకు శుక్రవారం ఉదయం పాఠశాల స్థాయిలో చిత్రలేఖనం ద్వారా వివిధ చిత్రాలను రూపొందించి ఎగ్జిబిషన్ నిర్వహించారు.. ఈ కార్యక్రమాన్ని పాఠశాల



ప్రధానోపాధ్యాయులు, మరియు ఎంఈఓ నెమ్మకంటి దామోదర్ ప్రసాద్ ప్రారంభించారు విద్యార్థులు వివిధ రంగులతో రూపొందించిన పలు చిత్రలేఖన రూపాలను ఆయన వీక్షించి సంతృప్తి చెందారు,ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు, కార్యక్రమాలనుద్దేశించి ఆయన మాట్లాడుతూ పిల్లల్లో చిత్రలేఖనం ద్వారా ప్రతిభాపాటవాలు మెరుగైతాయని, అంతేకాకుండా,పిల్లల్లో మానసిక ఉల్లాసం, సృజనాత్మకత పెంపొందుతాయని,నేటి విద్యా విధానంలో చిత్రలేఖనం ఎంతో దోహదపడుతుందని,ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. అనంతరం చిత్రలేఖనంలో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు,అనంతరం చిత్రలేఖనం ఉపాధ్యాయుడు షేక్ మదార్ సైదులు మాట్లాడుతూ చిత్రలేఖనం ద్వారా పిల్లల్లో వివిధ కళారూపాలలో నైపుణ్యాలు సంపాదిస్తారని,ఉన్నత పాఠశాల స్థాయిలో చిత్రలేఖనం ఒక సబ్జెక్టుగా ప్రవేశపెడితే బాగుంటుందని ఆయన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు...
ఈ కార్యక్రమంలో ఎంఈఓ దామోదర్ ప్రసాద్, పాఠశాల ఇంచార్జ్ మాదినేని నరసింహారావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు,పాఠశాల సబర్డినేట్స్,విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.....

# నిత్య అన్నదాన సత్రానికి 25 క్వింటాళ్ల బియ్యం వితరణ.

- ప్రతి ఏటా ఇస్తున్న ఐ టి సి, పి ఎస్ పి డి యాజమాన్యం.
- ఐటీసీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపిన దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి.
- పాల్గొన్న ఐ టి సి యాజమాన్యం యూనిట్ ప్రతినిధి చంగల్ రావు, ప్రముఖ ఐ టి సి కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చ్ 15, భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి ఐ టి సి, పి ఎస్ పి డి యాజమాన్యం 25 క్వింటాళ్ల బియ్యాన్ని వితరణగా అందజేశారు. వచ్చేనెల ఏప్రిల్ 17 తారీకు శ్రీరామనవమి, 18 వ తారీకు పట్టాభి షేకాన్ని పురస్కరించుకొని బియ్యాన్ని వితరణగా అందజేసినట్లు ఐ టి సి, పి ఎస్ పి డి యూనిట్ బాధ్యులు చంగల్ రావు తెలిపారు. దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే విధంగా ఐటీసీ యాజమాన్యం ప్రతి సంవత్సరం దేవస్థానానికి బియ్యాన్ని అందజేస్తున్నట్లు, అదే. విధంగా దేవస్థానానికి పలు విధాలుగా ఐటీసీ యాజమాన్యం సహాయ సహకారాలు అందజేస్తున్నందుకు వారికి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐటిసి ప్రముఖ కాంట్రాక్టర్ పాకాల దుర్గాప్రసాద్, దేవస్థానం ఏఈఓ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ

- పంపిణీ చేసిన ఎమ్మెల్యే అభిమానులు కార్యకర్తలు

శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం : మార్చ్ 15 ( సి కె న్యూస్ )

రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులు కార్యకర్తలు కలిసి స్థానిక ప్రభుత్వ దావఖానాలో పేద ప్రజలకు పండ్లు పాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు



# వలిగొండ మండల పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని శంకుస్థాపన చేసిన.

కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే.



సీ కే న్యూస్ :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని గ్రామాలు సంఘం. గోకారం. జాలు కాలువ. నాగారం. వలిగొండ. పులిగిల్ల. వెల్వర్తి.మొగిలిపాక. గ్రామాలలో బోనగిరి ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి పర్యటిస్తూ అభివృద్ధి పనులను ప్రారంభించిన్నారు. ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ. భువనగిరి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి. వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహ మండల నాయకులు కనుకల కిష్టయ్య పాశం సత్తిరెడ్డి బద్ధం సంజీవరెడ్డి మామిడి సత్తిరెడ్డి. ఎంపీటీసీ బెలిదే నాగయ్య సేటు గుండు దానయ్య సహదేవు.తుమ్మల శ్రీను. వెల్వర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిగిల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగిలిపాక కాంగ్రెస్ పార్టీ నాయకులు జాలుకాలువ కాంగ్రెస్ పార్టీ నాయకులు పహిల్వాన్ పురం కాంగ్రెస్ పార్టీ నాయకులు. పాల్గొన్నారు.

# చందాయిపేట గ్రామం లో సిసి రోడ్డు పనులను శంకుస్థాపన చేసిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



సి కే న్యూస్ చేగుంత ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్. 15:చేగుంట మండలం లో పలు అభివృద్ధి కార్యక్రమం లో పాల్గున్నా దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి, తాను మాట్లాడుతూ దుబ్బాక ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం తన లక్ష్యం అని అన్నారు ఈ కార్యక్రమంలో చేగుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు మాసాయిపేట శ్రీనివాస్,జనరల్ సెక్రటరీ మొజామిల్, మహేష్,ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు,ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు, ఫిషర్ అధ్యక్షులు సోమా వెంకటేష,కాశబోయిన భాస్కర్,పి ఏ సి ఎస్ చైర్మన్ మేకల పరమేష్, జూక్కంటి రాజా గౌడ్, రజనక ప్రవీణ్ కుమార్ చైర్మన్,ఎంపిటిసి ఐతె రఘు రాములు వెంకటలక్ష్మి, దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ గొల్లపాలి కనకయ్యా యాదవ్ ,సంద్రు శ్రీకాంత్, దుబ్బాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సాయి కుమార్ గౌడ్, మద్దూరి రాజు,పబ్బ శ్రీనివాస్ గుప్తా, నాగేష్ గుప్తా, చందాయి పేట్ గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఆడ కూతురు వివాహానికి ఆర్థిక సాయం అందజేసిన పోలోజు వనజ అనిల్ కుమార్, పందుల రాజేష్



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్ )మార్చి 15:చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామ ఐదో వార్డ్ కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పుట్ట రేణుక సైదులు కుమార్తె అయిన మాధవి వివాహానికి వార్డు కౌన్సిలర్ పోలోజు వనజ అనిల్ కుమార్ 10,000వేల రూపాయల ఆర్థిక సాయం, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పందుల రాజేష్ గౌడ్ 5,000 వేల రూపాయల ఆర్థిక సాయం వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ది గారి విగ్నేష్, బండి రాజు ,చింతల రాజు ,చిత్రాల రాజు ,శ్యామల అనిల్, ఉందాడి నాగరాజు, బోలమోని నరేష్ రెడ్డి, రెడ్డ గోనిపవన్ తదితరులు పాల్గొన్నారు.

# సెక్టార్ అధికారులు తమ విధులు, బాధ్యతల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలి-కలెక్టర్ వి.పి. గౌతమ్

సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం : సెక్టార్ అధికారులు తమ విధులు, బాధ్యతల పట్ల పూర్తి అవగాహన కలిగివుండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులకు ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘ నియమ, నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు. సెక్టార్ అధికారుల విధులు మూడు అంచెలుగా వుంటాయని, పోలింగ్ కు 72 గంటల ముందు, పోలింగ్ కు ఒక రోజు ముందు, పోలింగ్ రోజున విధులు కీలకమని అన్నారు. సెక్టార్ అధికారులు వల్నరబులిటి మ్యాపింగ్ చేయాలన్నారు. వల్నరబులిటి గ్రూప్స్, ఎవరు చేస్తున్నారు గుర్తించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు చేయాలన్నారు. గడచిన ఎన్నికల్లో 10 శాతం కంటే తక్కువ పోలింగ్, 90 శాతం కంటే ఎక్కువ పోలింగ్ జరిగి, ఒకే అభ్యర్థికి 75 శాతం కంటే ఎక్కువ ఓట్లు పోలయిన పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ ప్రక్రియ ఆగిన కేంద్రాలు, ఏఎస్ డి జాబితా అసాధారణంగా ఉన్న పోలింగ్ కేంద్రాలు ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వల్నరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లు స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఓటుహక్కు వినియోగించుకొనేలా నమ్మకం కలిగించాలన్నారు. సెక్టార్ అధికారులు గత ఎన్నికల్లో పోలింగ్ శాతం, జెండర్ రేషియో చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత రెండు ఎన్నికల్లో ఎంసిసి అతిక్రమణలపై దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు, ఒక సెక్టార్ అధికారికి గరిష్టంగా 12 పోలింగ్ కేంద్రాల కేటాయింపు ఉంటుందని, సెక్టార్ అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల




రూట్ మ్యాప్ పై పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. సి-విజిల్ యాప్ పై విస్తృత ప్రచారం కల్పించి, పెద్దఎత్తున యువత తో యాప్ డౌన్లోడ్ చేయించాలన్నారు. 1950 కాల్ సెంటర్ పై విస్తృత ప్రచారం చేయాలన్నారు. స్థానిక యువతతో సమావేశాలు ఏర్పాటుచేసి, వారికి అవగాహనతో పాటు చైతన్యం కల్పించాలన్నారు. ఇవిఎం ల రవాణా చాలా2జాగ్రత్తగా చేయాలన్నారు. ఇవిఎం ల రవాణాను జిపిఎస్ ఉన్న క్లోజ్డ్ వాహనంలోను, ఎస్కార్ట్ తోపాటు చేపట్టాలన్నారు. సెక్టార్ అధికారులు హ్యాండ్ బుక్ ను పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే పై అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, అప్రమత్తంగా వుంటూ, సమర్థవంతంగా నిర్వర్తించాలని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణా ఐపీఎస్ మౌనిక, అదనపు డిసిపి జి. ప్రసాద రావు, జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె. శ్రీరామ్, ఆర్డీవోలు, ఏసీపీలు, సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# వలిగొండ మండల పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొని శంకుస్థాపన చేసిన.

కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే.



సికె న్యూస్ :యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని గ్రామాలు సంఘం. గోకారం. జాలు కాలువ. నాగారం. వలిగొండ. పులిగిల్ల. వెల్వర్తి.మొగిలిపాక. గ్రామాలలో బోనగిరి ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి పర్యటిస్తూ అభివృద్ధి పనులను ప్రారంభించిన్నారు. ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ. భువనగిరి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని. ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటానని మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజు జెడ్పిటిసి వాకిటి పద్మ అనంతరెడ్డి. వైస్ ఎంపీపీ ఉమా బాల నరసింహ మండల నాయకులు కనుకల కిష్టయ్య పాశం సత్తిరెడ్డి బద్ధం సంజీవరెడ్డి మామిడి సత్తిరెడ్డి. ఎంపీటీసీ బెలిదే నాగయ్య సేటు గుండు దానయ్య సహదేవు.తుమ్మల శ్రీను. వెల్వర్తి కాంగ్రెస్ పార్టీ నాయకులు పులిగిల్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు మొగిలిపాక కాంగ్రెస్ పార్టీ నాయకులు జాలుకాలువ కాంగ్రెస్ పార్టీ నాయకులు పహిల్వాన్ పురం కాంగ్రెస్ పార్టీ నాయకులు. పాల్గొన్నారు.

# రామన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో బహుజన పితామహుడు మాన్య శ్రీ కాన్సిరాం 90వ జయంతి వేడుకలు



రామన్నపేట సి కే న్యూస్ మార్చ్ 15

బహుజన్ సమాజ్ పార్టీ వ్యవస్థాపకులు,బహుజన రాజ్యాధికార పితామహుడు మాన్యశ్రీ కాన్షీరాం 90 జయంతి వేడుకలు సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో నకిరేకల్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పావురాల నరసింహ యాదవ్ మాట్లాడుతూ భారతదేశ సామాజిక వ్యవస్థలో బీసీ,ఎస్సీ,ఎస్టీ,మత మైనారిటీ వర్గాలుఅక్షరానికి,సంపదకు,అధికారానికి.దూరంగానెట్టివేయ ంబడ్డాయి.ఈ వర్గాలను బహుజన మహనీయుల సిద్ధాంతంతో రాజకీయంగా ఏకం చేసి అణగారిన వర్గాలకు రాజ్యాధికారాన్ని అందించిన యోధుడు మాన్యశ్రీ కాన్షీరాం.బహుజన.వర్గాలకురాజ్యాధికారమే లక్ష్యంగా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు సైకిల్ యాత్ర.చేసిఉద్యోగులను,మేధావులను,విద్యార్థులను, ప్రజలందరిని ఏకం చేసి బహుజనులకు అధికారాన్ని అందించి దేశ రాజకీయాల్లో కొత్త చరిత్ర లిఖించిన మహోన్నత రాజకీయ శిఖరం అని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మేడి సంతోష్. మండల మహిళా కన్వీనర్ బందెల అనిత.మండల ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నరసింహ పాల్గొన్నారు

# గురుదత్తా ఫౌండేషన్ సేవలు విస్తృత పరచాలి : మంత్రి తుమ్మల

సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం : గురుదత్తా ఫౌండేషన్ సేవలు విస్తృత పరచి, విద్య, వైద్య రంగాల్లో ప్రజలకు సేవలు అందించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి ఖమ్మం అర్బన్ మండలం పోలేపల్లి లోని గురుదత్తా ఫౌండేషన్ సందర్శించి, ఈత మిత్రుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల కోరిక, ఆకాంక్షల మేరకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గురుదత్తా ఫౌండేషన్ కు రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు, అప్రోచ్ రహదారులు చేపట్టాలని అన్నారు. రహదారి వెంబడి కావాల్సిన విద్యుత్ లైన్, స్తంభాలు ఏర్పాటు చేయాలన్నారు. రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. నది ఒడ్డున సౌకర్యాలు కల్పించి, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పన చేయాలన్నారు. మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించాలన్నారు. రెవిన్యూ అధికారులు సర్వే చేపట్టి, హద్దులు ఫిక్స్ చేయాలన్నారు. మున్నేరు రిటైనింగ్ వాల్ ప్లాన్ ప్రకారం చర్యలు తీసుకోవాలని అన్నారు. భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా ప్రణాళిక చేయాలన్నారు.



దానవాయిగూడెం చెక్ డ్యామ్ ఎత్తు పెంచాలన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుకు ఆలోచన చేయాలన్నారు. అన్ని శాఖలు సమన్వయంతో సమగ్ర ప్రణాళిక రూపిందించాలన్నారు.

ఈ సందర్భంగా మంత్రి పామాయిల్ మొక్కలు నాటారు.

ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఎస్ఇ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, జిల్లా హార్టికల్చర్ అధికారి రమణ, ఇర్రిగేషన్ ఇఇ వెంకటేశ్వర రావు, జిల్లా పర్యాటక అధికారి సుమన్ చక్రవర్తి, పట్టణ ఏసీపీ తిరుపతి రెడ్డి, గురుదత్తా ఫౌండేషన్ వి. లక్ష్మయ్య, సిహెచ్. వెంకటేశ్వర రావు, శంకరయ్య, కృష్ణయ్య, ప్రభాకరరావు, ప్రసాద్, రాంరెడ్డి, గోపాల్ రావు, మల్లారెడ్డి, రాయల నాగేశ్వరరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సీకే న్యూస్ గూడూరు ప్రతినిధి దానం నరసింగరావు:తిరుపతి జిల్లా గూడూరునియోజకవర్గం పరిధిలో ఉన్న క్లస్టర్ ఇంచార్జ్లు,ముఖ్యనాయకులు,యూనిట్ ఇంచార్జ్ లు,బూత్ కన్వీనర్ల తో తెలుగుదేశం పార్టీ సందన కర్త రవీంద్ర బాబు గారి ఆధ్వర్యంలో ఆషిక్ గ్రాండ్ హెూటల్ నందు సమీక్ష సమావేశం నిర్వహించారు.

శంఖ రావం కార్యక్రమం ద్వారా సూపర్ 6 పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లాలని అన్నారు ఉండేది కొద్ది రోజులు మాత్రమే కావున అందరూ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని అన్నారు పార్టీ లో చేరికలు ఉంటే అందరూ ముందుగా వచ్చిన వారికి మాత్రమే ప్రాధాన్యం ఉంటుంది తరువాత వచ్చే వారికి అంత ప్రాముఖ్యత ఉండదని అన్నారు. 17 వ తేదీన చిలకలూరిపేట నందు జరిగే భారీ బహిరంగ సభకు నియోజకవర్గం నుండి అందరూ పాల్గొని జయప్రదం చేయాలనీ అన్నారు.

అలాగే నారా భువనేశ్వరి పర్యటన కూడా నియోజకవర్గంలో ఉంది దానిని కూడా జయప్రదం చేయాలనీ అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ, క్లస్టర్, యూనిట్, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపట్టాలి



**సికే న్యూస్ ప్రతినిధి ఖమ్మం:** బాల్య వివాహాల నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మహిళా,శిశు, వికలాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో బాల్య వివాహాల నిర్మూలన, బాలల సంక్షేమ సమితి,జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంరక్షణలో ఉన్న శిశువుల వివరాలు,పిల్లల దత్తతపై ఆయన సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల సంక్షేమ సమితి,బాలల పరిరక్షణగా విభాగం,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సభ్యులకు సమావేశం నిర్వహించారు.దీనిలో భాగంగా బాలల సంక్షేమ సమితి యందు హాజరైనటువంటి పిల్లలు ఎంతమంది బాల్యవివాహాల గురించి,ఎంతమంది అటువంటి కేసులు మన దృష్టికి రాగానే ఫైల్ చేసిన ఎఫ్ఐఆర్లు ఎన్ని?
ఎటువంటి చర్యలు తీసుకున్నారు? అటువంటి పిల్లలు గురించి అడిగి తెలుసుకున్నారు. బాల్యవివాహాలు ఎక్కువగా వస్తున్నటువంటి మండలాల మీద దృష్టి పెట్టాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వచ్చినటు వంటి కాల్స్ సమాచారం పూర్తి వివరాలతో నమోదు చేసుకోవాలన్నారు.ప్రతి నెల ఫాలో అప్ చేయాలన్నారు. బాల్యవివాహాలు అయినట్లు గుర్తించితే వెంటనే ఎఫ్ఐఆర్ చేయాలన్నారు.బాల్య వివాహం జరిగిందని తెలిస్తే మండల తహాసీల్దారుల చేత బైండవర్ చేయించి ఒక లక్ష వరకు ప్రభుత్వానికి కట్టించే విధంగా బైండ్వరు చేయించాల న్నారు.అది బ్రేక్ చేసిన వారి మీద చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దత్తతకి దరఖాస్తు చేసుకోవాలనుకున్న దంపతులకు అవగాహన కల్పించి వారు దరఖాస్తు చేసుకునేలా వారికి వివరాలు తెలియజేయలన్నారు . దరఖాస్తు చేసుకున్న దంపతులు నిర్వహించే గృహ అధ్యయన రిపోర్ట్ సకాలంలో నిర్వహించాలనారు.దత్తతకి వచ్చిన పిల్లల రిపోర్టు కూడా సకాలంలో నిర్వహించాలి. ఆపరేషన్ స్మైల్ అండ్ ముస్కాన్లు రెస్క్యూ అయిన పిల్లల యొక్క ప్రస్తుత స్థితి గురించి అడిగి తెలుసు కున్నారు.
ఈకార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి,డి.సి. పి.ఓ. విష్ణు వందన,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు లక్ష్మయ్య, లింగయ్య,అనిత తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ నెల మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు రంజాన్ నెల శుభాకాంక్షలు.

- తెలియజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),మార్చి 15,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలో మస్జిద్ లో పవిత్ర ఆరాధనలకు ప్రతీకగా నిలిచే రంజాన్ నెల మాసం సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి నమాజ్ లో పాల్గోని ప్రత్యేకమైన ప్రార్ధనలు చేసినారు అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ నెల శుభాకాంక్షలు తెలియజేసిన పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం మండలం ఎంపీపీ ముత్తినేని సుజాత, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎస్కే.ఖదీర్, కాంగ్రెస్ పార్టీ మండల అద్యక్షుడు ఓరుగంటి భిక్షమయ్య, ముస్లిం మత పెద్దలు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.ర

## పోలంపల్లి లో డ్వాక్రా మహిళా బిల్డింగ్ వర్కను ప్రారంభించిన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి







**సి కె న్యూస్ చేగుంట ప్రతినిధి కొండి శ్రీనివాస్ మార్చ్ 15:** చేగుంట మండల పోలంపల్లి గ్రామంలో డ్వాక్రా మహిళా పెండింగ్ లో ఉన్న బిల్డింగ్ కు నిధులు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కి పొలంపల్లి కాంగ్రెస్ పార్టీ తరఫున వారికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో పోలంపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకుల కొండి శ్రీనివాస్ కర్రే స్వామి చౌడం నర్సింలు నరేష్ సురేష్ యాదగిరి సత్యం నర్సింలు యాట నర్సింహులు రమేష్ రాజు మరియు చేగుంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్, ఉపాధ్యక్షుడు మాసాయిపేట శ్రీనివాస్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు స్టాలిన్ నర్సింలు,పుర్ర ఆగమయ్య, కాశబోయిన భాస్కర్ రాంపూర్ మాజీ సర్పంచ్,%ూాజూ% చైర్మన్ మేకల పరమేష్, జుక్కంటి రాజా గౌడ్, రజనక ప్రవీణ్ మార్కెట్ కమిటీ చైర్మన్,ఎంపిటిసి ఐతె రఘు రాములు వెంకటలక్ష్మి,గొల్లపల్లి కనకయ్య యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్,సంద్రు శ్రీకాంత్, దుబ్బాక నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ సాయి కుమార్ గౌడ్, మద్ద

# ఖమ్మం నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దుతా.. మంత్రి తుమ్మల

**సికే న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** ఖమ్మం నగరాన్ని ఆదర్శ నగరంగా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం మంత్రి నగరంలో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేశారు. 49వ డివిజన్ లో రూ. 70.21 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు రామాలయం సెంటర్ వద్ద, 57వ డివిజన్ వికలాంగుల కాలనిలో రూ. 72 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, 5వ డివిజన్ యూపీహెచ్ కాలనిలో రూ. 72 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, 2వ డివిజన్ ఎస్ఎఫ్ఎస్ స్కూల్ వద్ద రూ. 72 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, 8వ డివిజన్ గోపాలపురం లో రూ. 72 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, 27వ డివిజన్ శ్రీనివాస నగర్ లో రూ. 74 లక్షలతో చేపట్టే సిసి రోడ్, సైడ్ కాల్వల నిర్మాణ పనులకు, రూ. 25 కోట్ల అంచనాలతో చేపట్టే ఖమ్మం- కొదుమూరు 2 లైన్ల ఆర్ అండ్ బి రహదారిని 4 లైన్ల రహదారిగా అభివృద్ధి, పటిష్ట పరిచే పనులకు మంత్రి శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.
వికలాంగుల కాలనీ వద్ద జరిగిన సిసి రోడ్, సైడ్ కాల్వల శంఖుస్థాపన సందర్భంగా నగరపాలక సంస్థ సిబ్బందికి



చెందిన సెప్టిక్ ట్యా%శీ%క్ క్లినింగ్ వాహనాన్ని మంత్రి ప్రారంభించారు. ఇట్టి మెషీనరీని నగరపాలక సంస్థ కు చెందిన లిక్విడ్ వేస్ట్ పై పనిచేసే వారికి, మ్యానువల్ స్కావెంజింగ్ కాకుండా, మిషనరీతో క్లినింగ్ చేసేట్లుగా, నేషనల్ సఫాయి కర్మచారి ఫైనాన్షియల్ కార్పోరేషన్ ద్వారా సబ్సిడీపై రుణ సౌకర్యం ద్వారా అందించబడింది. ఇట్టి యూనిట్ విలువ రూ. 19.34 లక్షలు కాగా, సబ్సిడీ మొత్తం రూ. 8.50 లక్షలు, సబ్సిడీ పోనూ మిగులు మొత్తం వాయిదాలలో చెల్లించాల్సి ఉంటుంది. ఇట్టి మెషినరీ నగరపాలక సంస్థ ఎంగేజ్ చేసుకొని, వారికి ఉపాధి కల్పిస్తుంది.
ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్యామ్ ప్రసాద్, పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణ లాల్, కార్పొరేటర్లు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సికె న్యూస్ కథనానికి స్పందించిన గ్రామ అధికారి



### రోడ్ల వెంట ఉన్న చెత్త వ్యర్థాలు తొలగింపు

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 15 :** మఠం పల్లి గ్రామంలో రహదారి ప్రక్కన వ్యర్థాలు ఇండ్ల ముందర కంపు కొడుతోందన్న ప్రజలు పట్టించుకోని గ్రామ అధికారులు అనే కథనం ఫిబ్రవరి 20వ తేదీన న్యూస్ ప్రచురించడం జరిగింది.దానికి శుక్రవారం ఉదయం గ్రామ పంచాయతీ కార్యదర్శి స్పందిస్తూ మెయిన్ రోడ్డు నుండి ప్రభుత్వ పాఠశాలకు వెళ్ళే రహదారి ప్రక్కన కాలనీ వాసులు ఇంటిలో నీ పనికి రాని చెత్త వ్యర్థాలు రోడ్డు పక్కన వేసిన వాటిని పంచాయతీ సిబ్బంది ట్రాక్టర్ తో వచ్చి జెసిబి తో అక్కడ ఉన్న వ్యర్థాలను పూర్తిగా తొలగించారు.





మఠంపల్లి గ్రామంలో రహదారి ప్రక్కన వ్యర్థాలు

... చాలా ఇబ్బంది కలుగుతుందని ఆ ప్రక్కనే ప్రభుత్వ పాఠశాల ఉన్నదని ఎంతోమంది పిల్లలు విద్యనభ్యసిస్తున్నారని విద్యార్థులు పాదచారులు అటు నుండి వెళ్లాలంటే ముక్కులు మూసుకొని వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని ఎవరు పడితే వారు ఇంటిలోని వ్యర్థాలను బాధ్యత లేకుండ ఇక్కడ పడవేయడం వల్ల వివిధ రకాల జబ్బులు వచ్చే ప్రమాదం ఉందని గ్రామ అధికారులు ఇట్టి విషయమై దృష్టి సారించి వెంటనే అక్కడ ఉన్న వ్యర్థాలను తొలగించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఇంటర్ స్టేట్ పర్మిషన్ లేకుండా తెలంగాణ నుంచి ఆంధ్ర మీదుగా వస్తున్న ఇసుక లారీలు.

### పై అధికారులు, పోలీసు వారు కేసులు నమోదు చేయాలి....

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,మార్చ్ 15,** దుమ్ముగూడెం మండలం తూరుబాక ఇసుక ర్యాంపు నుంచి భద్రాచలం మీదుగా హైదరాబాద్ తరలిస్తున్న 15 ఇసుక లారీలను ఎటపాక పోలీస్ స్టేషన్ వద్ద పోలీసులు పట్టుకున్నారు. 15 లారీలకు ఇంటర్ స్టేట్ రోడ్డు పర్మిట్ లేకపోవడం వల్ల పోలీసులు ఇసుక లారీలను పోలీస్ స్టేషన్ ఎదుట ఆపివేశారు. గత కొన్ని రోజులుగా రాజకీయ అండదండలతో భద్రాచలం ఖమ్మం కు చెందిన ముగ్గురు ప్రముఖులు ఈ వ్యాపారానికి తెరలేపినరు, వీరికి స్థానిక అధికారులు రాజకీయ నాయకులు అండదండలు ఉన్నాయని విచ్చలవిడిగా రెచ్చిపోతున్నారు. ఇసుక ర్యాంపు పరిమిషన్ ఉన్నప్పటికీ గతంలో ఇలాంటి పరిస్థితి తెలంగాణలో ఏర్పడింది. భద్రాచలం కు అనుకుని ఉన్న ఆంధ్ర కు చెందిన గుండాల ఇసుక ర్యాంపు నుండి ఇంటర్ స్టేట్ అనుమతులు లేకుండా తెలంగాణలోకి వచ్చినందుకు తెలంగాణ విజిలెన్స్ అధికారులు సుమారు 17 లారీల పై కేసులు నమోదు చేశారు మరియు ఒక్కో లారీకి సుమారుగా (1.50 లక్షల) లక్షన్నర వరకు అపరాధ రుసుమం వేశారు . అదే రీతిలో తెలంగాణలో ఉన్న తూరుపాక ఇసుక ర్యాంపు పర్మిషన్ ఉన్నప్పటికీ ఆంధ్రాలో కి ఇంటర్ స్టేట్ పర్మిషన్ లేదు కాబట్టి ఈ 15 లారీల పై కేసులు నమోదు చేయాలని, ప్రజలు, పలువురు పెద్దలు కోరుతున్నారు.

## సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఉద్యోగల కొరకు దరఖాస్తు ఆహ్వానం...

- ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్.



**సికే న్యూస్ ప్రతినిధి మార్చ్ 15,** సమీకృత గిరిజన అభివృద్ధి సంస్థ, భద్రాచలం వారి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం మరియు ఖమ్మం జిల్లాలో గల నిరుద్యోగ గిరిజన యువత సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ వారి నోటిఫికేషన్ లో గల మేనేజ్మెంట్ ట్రైని, జూనియర్ ఎస్టేట్ ఆఫీసర్, జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్, జనరల్ డ్యూటీ మెడికల్ ఆఫీసర్ మరియు సబ్ ఓవర్ సిర్ ట్రైని గల పోస్టులకు దరఖాస్తు చేసుకోవల సిందిగా ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన నిరుద్యోగ యువతకు పరీక్ష ఫీజు నుండి మిన హాయింపు కలదని, కేవలం ఆన్లైన్ అప్లికేషన్ ప్రాసెసింగ్ ఫీజు రూ. 100/- మాత్రమే చెల్లించాలని, విద్యార్హత, పోస్టుల వివరాలు వయోపరిమితి మిగతా వివరాలను %షషష. ఒఎషశ్రీఎఱఅవం.ఞశీఎ% వెబ్ సైట్ నందు సందర్శించి అర్హత గల యువత ఈనెల 18వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు దరఖాస్తు చేసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## ధరణి సంబంధించిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.



**సికే న్యూస్ ప్రతినిధి మార్చి 15,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐ డి ఓ సి కార్యాలయం సమావేశపు హాలులో ధరణి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, మీసేవ ధ్రువీకరణ పత్రాలు, సీతమ్మ సాగర్, ఇసుక రీచ్ లు, అటవీ భూములు తదితర అంశాల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తుల పై రెవెన్యూ, అటవీ,సర్వే అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.
కలెక్టర్ మాట్లాడుతూ ధరణి ఫిర్యాదు వ్యక్తిగతంగా పర్యవేక్షణ చేయాలని కూలంకషంగా పరిశీలించిన తదుపరి మాత్రమే సిఫారసు చేయాలని చెప్పారు. రానున్న ఏడు రోజుల్లో పెండింగ్ లో ఉన్న ధరణి ఫిర్యాదులన్నిటిని క్లియర్ చేయాలని చెప్పారు. దరఖాస్తు తిరస్కరణకు గురైన పక్షంలో అందుకు గల కారణాలను చెక్ లిస్టులో నమోదు చేయాలని చెప్పారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా డాక్యుమెంట్ పర్ఫెక్ట్ గా ఉన్నాయో లేదో పరిశీలన చేయాలని చెప్పారు. పార్టిషన్ ఫైలు తనిఖీ చేస్తామని పొరపాట్లు ఉంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతి ఫిర్యాదు నిర్దేశించిన సమయంలో గా పరిష్కరించాలని చెప్పారు. ప్రతి రెవెన్యూ కార్యాలయంలో ధరణి అప్లికేషన్ రిజిస్టర్ ఏర్పాటు చేయాలని ప్రతి అప్లికేషన్ ఇన్ మరియు అవుట్ తప్పనిసరిగా రిజిస్టర్లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.
కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్, మీసేవ పెండింగ్ దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అన్ని మండలాల్లోని తాసిల్దారులు ఆర్డీవోలు తమ పరిధిలోని దరఖాస్తులన్నీ పది రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు.ప్రజలు పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికై దూర ప్రాంతాల నుండి ప్రజావాణి కి వస్తున్నారని మీ స్థాయిలో పరిష్కరించాల్సిన సమస్యలను పరిష్కరిస్తే ప్రజలు ఇంత దూరం రావాల్సిన అవసరం ఉండదని చెప్పారు. జిల్లాలో కొన్ని మండలాల్లో పెండింగ్ దరఖాస్తులు అధికంగా ఉన్నాయని ఎందుకు ఎన్ని పెండింగ్ ఉన్నాయని అధికారులను ప్రశ్నించారు సోమవారం కల్లా అన్ని పూర్తి చేయాలని ఆదేశించారు.
జిల్లాలో వివిధ అభివృద్ధి పనులు ప్రాజెక్టులకు అవసరమైన పెండింగ్ భూ సేకరణ ప్రక్రియను పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ల్యాండ్ బ్యాంక్ కు ఇచ్చిన భూముల్లో ఆక్రమణ లకు గురైతే సర్వే నెంబర్లతో సహా నివేదికలు అందజేయాలని చెప్పారు. కోర్టు కేసులకు జాప్యం చేయక సకాలంలో కౌంటర్ దాఖలు చేయాలని కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను రెండు రోజుల్లోగా పూర్తి చేసి నివేదిక అందజేయాలని అధికారులను ఆదేశించారు. ఈనెల 18వ తారీకు నుండి జరిగే పదవ తరగతి పరీక్షలకు ఎటువంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రాన్ని వ్యక్తిగతంగా పరిశీలించి అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని పరీక్ష కేంద్రాలలో త్రాగునీరు, ఫ్యాన్లు, లైట్లు, మరుగుదొడ్లు, తదితర సౌకర్యాలు అన్నిటిని ఏర్పాటు చేయాలని చెప్పారు.
డిస్టిక్ లెవెల్ సాండ్ కమిటీ ద్వారా ఇప్పటివరకు 9 ఇసుక రీచ్లకు అనుమతి ఇవ్వడం జరిగిందని రానున్న రెండు రోజుల్లో ఇంకో రెండు ఇసుక రీచ్లకు అనుమతి మంజూరు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇసుక కావలసినవారు మన ఇసుక వాహనం %ష్ట్రఞూం:ÑÑ/ఎఅఱజ.ఎస్తస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లో బుక్ చేసుకోవాలని చెప్పారు. వినియోగదారుని ఫోన్ నెంబర్ ఓటిపి ద్వారా బుకింగ్ జరుగుతుందని, ఆన్లైన్ పేమెంట్ తదుపరి వినియోగదారుడు కి బుకింగ్ కి సంబంధించిన మెసేజ్ ఫోన్ కి వస్తుందని తమ యొక్క బుకింగ్ ట్రాకింగ్ చేసుకోవచ్చు అని కలెక్టర్ తెలిపారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని తెలిపారు. ఇసుకరీచుల్లో ఉదయం నుండి సాయంత్రం 6:00 వరకు మాత్రమే లోడింగ్ అనుమతి ఉంటుందని ఆమె తెలిపారు. ప్రతి ఈ స్కరీచుల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఇసుక సంబంధించిన ఫిర్యాదులు మరియు సందేహాలను నివృత్తి కొరకు 08744 241950 హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.అటవీ శాఖ పరిధిలో పెండింగ్లో ఉన్న భూ సమస్యలకు పరిష్కారానికై అటవీ, రెవెన్యూ మరియు సర్వే జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి వారి సంతకాలతో కూడిన నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పెండింగ్లో ఉన్న ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం జిల్లా అటవీశాఖ అధికారి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ పోడు పట్టాలు ఉన్నవారు తప్ప కొత్తగా పోడు వ్యవసాయం కోసం చెట్లను ఎవరు కొట్టకూడదని అలా చెట్లను నరికిన యెడల కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. రెవెన్యూ అధికారులు గిరిజనులకు పోడు వ్యవసాయం మీద అవగాహన కల్పించాలని కొత్తగా పోడు ఎవరు కొట్టకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో డిఆర్ఓ . రవీంద్రనాథ్, ఆర్డీవోలు మధు, దామోదర్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఏవో గన్య మరియు అన్ని మండలాలు తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు...